TIMES OF VARTHA (13-12-23)fff_times of varha main (13-2).qxd 12/13/2023 6:05 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 13 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 160 | పేజీలు 09 | వెల : 6/-


## దయచేసి ఆస్పత్రికి ఎవరూ రావద్దు

### వీడియో సందేశం విడుదల చేసిన కెసిఆర్



**హైదరాబాద్,డిసెంబర్12 :** తనను పరామర్శించేందుకు, చూసేందుకు అభిమానులు, పార్టీ నేతలు యశోద ఆస్పత్రికి రావద్దని దయచేసి సహకరించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కోరారు. ఈ మేరకు ఓ వీడియోలో సందేశం విడుదల చేశారు. వీడియోలో కేసీఆర్ ఏం చెప్పారంటే... 'నాతోపాటు వందలాది పేషంట్లకు ఇబ్బంది కలగకూడదు. త్వరలోనే కోలుకుని మీమధ్యకు వస్తాను. ఇన్ఫెక్షన్ వస్తుందని డాక్టర్లు నన్ను బయటకు పంపడంలేదు. నేను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నానని త్వరలో సాధారణ స్థితికి చేరుకుని మీ నడుమకే వస్తానని.. అప్పుడిదాకా సంయమనం పాటించి యశోద దవాఖానకు రావొద్దని కేసీఆర్ సూచించారు. ప్రజలనుద్దేశించి ప్రత్యేకంగా ఓ వీడియోను కేసీఆర్ విడుదల చేశారు. ఇదిలావుంటే సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ పరామర్శించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోని ప్రజాసేవలోకి రావాలని అక్బరుద్దీన్ ఆకాంక్షించారు. ఇప్పటికే కేసీఆర్‌ను చంద్రబాబు, చిరంజీవి, ప్రకాశ్ రాజ్, భట్టి విక్రమార్క, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులుతో పాటు పలువురు నాయకులు పరామర్శించిన సంగతి తెలిసిందే. కేసీఆర్ కాలు జారి కింద పడడంతో ఆయనకు హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కేసీఆర్ వాకర్ సాయంతో నడుస్తున్నారు. మరో ఐదారు వారాల పాటు కేసీఆర్‌కు విశ్రాంతి అవసరమని వైద్యులు చెప్పారు.

# ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

- విభజన చట్టంలోనే దీనిని పొందుపరిచారు
- నాటి ప్రధాని మన్మోహన్ హామీ కూడా ఇచ్చారు
- మరోమారు ప్రత్యేకహోదా కోసం ప్రయత్నిస్తా
- త్వరలోనే తెలంగాణ భవన్ నిర్మాణం చేపడతాం
- తెలంగాణకు మణిహారంగా రీజినల్ రింగ్ రోడ్డు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,డిసెంబర్12 :** ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని, విభజన చట్టంలోనే ఇది ఉందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, అందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇస్తామని...అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఏపీని ఆదుకోవాలన్న లక్ష్యంతోనే పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక స్పెషల్ స్టేటస్ హామీ ఇచ్చారని అన్నారు. విభజన వేళ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిజానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఎప్పుడో హోదా దక్కేదని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీలో పర్యటిస్తున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి ఏపీ భవన్‌కు వెళ్లారు. అక్కడ పలు బ్లాక్‌లను మంత్రి పరిశీలించారు. ఉమ్మడి ఏపీ భవన్ ఆస్తుల వివరాలు, రాష్ట్ర వాటాను అధికారులు మ్యాప్ ద్వారా ఆయనకు వివరించారు. ఆ తర్వాత తెలంగాణ భవన్ నిర్మాణ స్థలాన్ని కోమటిరెడ్డి పరిశీలించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణ పనులు చేపట్టాలనుకుంటున్నట్లు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఏపీ భవన్‌కు చెందిన ఆస్తులను పరిశీలించామన్న ఆయన.. తెలంగాణ భవన్ నిర్మాణ వివరాలను సీఎంకు వివరిస్తానన్నారు. ఇప్పటికే నిర్మాణం ఆలస్యమైందన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి ఏపీ భవన్ విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య ఎలాంటి వివాదం లేదని స్పష్టం చేశారు. త్వరలో రీజనల్ రింగ్ రోడ్ మిగతా 7లో..

## కేంద్ర సర్వీస్ నుంచి వస్తున్న ఆమ్రపాలి

### సిఎం రేవంత్‌తో మర్యాదపూర్వక భేటీ



**హైదరాబాద్,డిసెంబర్12 :** ప్రస్తుతం ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి కాటా ఆమ్రపాలి తెలంగాణ రాష్ట్రానికి వచ్చేందుకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2010 బ్యాచ్‌కు చెందిన ఆమె రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ కేడర్‌కు అలాట్ అయ్యారు.గతంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. కాటా ఆమ్రపాలి 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా కొంతకాలం పనిచేశారు. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత సెంట్రల్ డిప్యూటేషన్‌పై ఢిల్లీ వెళ్లిన ఆమె తొలుత (2019 అక్టోబర్ 29వ తేదీ నుంచి) కేంద్ర కేబినెట్‌లో డిప్యూటీ సెక్రటరీగా దాదాపు ఏడాది కాలం పనిచేశారు. ఆ తర్వాత పిఎంఓలో డిప్యూటీ సెక్రటరీగా చేరారు. ఇటీవల కేంద్ర సర్వీసులో ఆమె డిప్యూటేషన్ పూర్తి కావడంతో రాష్ట్ర సర్వీసులో చేరనున్నారు. ఈ క్రమంలోనే సిఎం రేవంత్ రెడ్డిని ఆమ్రపాలి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె రిపోర్ట్ చేశారు. కాగా, ఆమెకు రేవంత్ ప్రభుత్వంలో కీలక పదవి కట్టబెట్టే ఛాన్స్ ఉందన్న టాక్ వినిపిస్తోంది.

## ప్రజలకు మెరుగైన పాలనే లక్ష్యం

### అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి

**జోగులాంబ గద్వాల,డిసెంబర్12 :** ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని, అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతెలిపారు. జోగులాంబ గద్వాల ఐడీవోసీ కార్యాలయ సమావేశ హాల్‌లో మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో మూడు రైస్ మిల్లులకు చెందిన యజమానులు ప్రభుత్వం నుంచి వడ్లు తీసుకొని బియ్యం ఇవ్వకుండా సుమారు రూ.100 కోట్ల అవినీతికి పాల్పడ్డారన్న ప్రచారం జరుగుతుందని.. వారిపై ఇప్పటివరకు పీడీ యాక్ట్ కేసులు ఎందుకు నమోదు చేయలేదని మిగతా 7లో..

## ఆందోళనకరంగా పౌరసరఫరాల శాఖ

- ఏకంగా రూ.56వేల కోట్ల నష్టం
- 12శాతం మంది రేషన్ వినయోగించడం లేదు
- కొత్త కార్డులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం
- పౌరసరఫరాల శాఖ సమీక్షలో మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,డిసెంబర్12 :** పౌరసరఫరాల శాఖ ఆర్థికపరిస్థతి ఆందోళనకరంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత పాలకుల వల్ల శాఖలో తప్పిదాలు జరిగాయని.. ఏకంగా రూ.56వేల కోట్ల నష్టంలో ఉందని మంత్రి చెప్పారు. మంగళవారం నగరంలోని సివిల్ సప్లై భవన్‌లో మంత్రి ఉత్తమ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 12 శాతం వినియోగదారులు రేషన్ కార్డులు ఉపయోగించడం మిగతా 7లో..

## నగర సమస్యలపై సిఎం రేవంత్ సమీక్ష

- సమీక్షకు హాజరైన ఎంఐఎం ఎమ్మెల్యేలు



**హైదరాబాద్,డిసెంబర్12 :** నగర సమస్యలపై అధికారులు, మంత్రులతో పాటు మజ్లిస్ ఎమ్మెల్యేలు ఏడుగురు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమీక్షించారు. సెక్రటేరియట్‌కు అక్బరుద్దీన్ సారధ్యంలో వచ్చిన ఎమ్మెల్యేలు.. పలు అంశాలపై చర్చించారు. పాతబస్తీ, మూసీ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించినట్లుగా చెబుతున్నారు. రేవంత్ రెడ్డితో సమావేశానికి వచ్చే ముందు ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించారు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ను ప్రభుత్వం ఎంపిక చేసుకోవడంపై విమర్శలు వచ్చాయి. ఇతర సీనియర్లు ఉన్నప్పటికీ ఆయననే ఎంపిక చేసుకున్నారని బీజేపీ నేతలు విమర్శించారు. అయితే ఇతర సీనియర్లు ఉన్నారు కానీ వారు పార్టీలు మారిన రికార్డు ఉన్న వారని అందుకే.. ఒకే పార్టీ నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్న అక్బరుద్దీన్ ను ఎంపిక చేశామని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి బొటాబొటి మెజార్టీ ఉండటం వల్ల మజ్లిస్ తో సన్నిహిత సంబంధాల కోసం ప్రయత్నిస్తు న్నారని బీజేపీ ఆరోపించింది. కారణం ఏమైనప్పటికీ అక్బరుద్దీన్ రెండు, మూడు రోజుల్లోనే తన ఎమ్మెల్యేలందరితో కలిసి రేవంత్ రెడ్డితో సమావేశం కావడం రాజకీయవర్గాలను కూడా ఆశ్చర్య పరుస్తోంది. కాంగ్రెస్ పార్టీతో చాలా కాలంగా మజ్లిస్ విబేధిస్తోంది. జాతీయ మిగతా 7లో..

## తెలంగాణలో పలువురు ఐపిఎస్‌కు స్థానచలనం

- హైదరాబాద్ సిపిగా కొత్తకోట శ్రీనివాసరెడ్డి
- సైబరాబాద్ సిపిగా అవినాశ్ మహంతి
- రాచకొండ సిపిగా సుధీర్ బాబు
- నార్కోటిక్ బ్యూరో డైరక్టర్‌గా సందీప్ శాండిల్యా
- డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని స్టీఫెన్ రవీంద్ర,చౌహాన్‌లకు ఆదేశం
- డిజిపి అంజనీకుమార్‌పై సస్పెన్షన్ ఎత్తేసిన ఎన్నికల సంఘం






**హైదరాబాద్,డిసెంబర్12 :** తెలంగాణలో పలువురు ఐపిఎలస్‌ల బదిలీలు జరిగాయి. పలువురికి కొత్త పోస్టులను ఇవ్వగా పాతవారిని డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. తెలంగాణలో మిగతా 7లో..

## పంచాయితీ, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- ఓటమితో పార్టీ కార్యకర్తలు కుంగిపోవద్దు
- ముందంతా మంచి కాలం ఉంది: హరీష్ రావు



**సంగారెడ్డి,డిసెంబర్12 :** పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా మని మాజీమంత్రి హరీష్ రావు అన్నారు. ఓడిపోయామని కుంగిపోవద్దు..వచ్చే పంచాయతీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపించాలని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డిలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రమంతా కొంత ఇబ్బంది ఉన్నా సంగారెడ్డిలో మాత్రం ఈ సారి గులాబీ జెండా ఎగిరింది. చింతా ప్రభాకర్ ఆరోగ్యం దెబ్బ తిన్నా ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థిగా కష్టపడి పని చేశారని ప్రశంసించారు. అధికార పార్టీ వాళ్లు మన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు. టీ ఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. అయినా ఇబ్బందులు ఎదుర్కొని ఎన్నో విజయాలు సాధించామ న్నారు. 2004 లో కాంగ్రెస్ మనతో పొత్తు పెట్టుకుని తెలం గాణ ఇవ్వలేదు. తెలంగాణపై కేసీఆర్ కి ఉన్న ప్రేమ ఇతరు లకు ఉండదని పేర్కొన్నారు. 14 ఏండ్లు కష్టపడి, పదవులు గడ్డి పోచల్లా వదిలేసి తెలంగాణ తెచుకున్నామని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు పొంగిపోలేదు..లేనప్పుడు కుంగి పోలేదు. బీఆర్ఎస్ అధికార పక్షంలో ఉన్నా ప్రతి పక్షం లో ఉన్నా మనమెప్పుడు ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. తెలంగాణాని అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టింది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. ప్రజలు కాంగ్రె స్‌కు అవకాశం ఇచ్చారు. వాళ్లు మనకంటే బాగా చేయాలని కోరుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం కొట్లాడుదాం అన్నారు. ప్రజల సమస్యలపై పోరాడే వారికే భవిష్యత్తు మనకే ఉంటుందని చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. అందరం కలసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఓటమిపై సమీక్ష జరుపుదాం. తప్పొప్పులు సరి చేసుకొని ప్రజల పక్షాన నిలబడుదామన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
13-12-2023
2

## శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

తిరుమల శ్రీవారిని మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర నూతన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దర్శించు కున్నారు.. స్వామివారి నైవేద్య విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్న వారికి టీటీడీ అధికారులు స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శన అనంతరం హుండీలో కానుకలు సమర్పించి మ్రొక్కులు చెల్లించారు, ఈ సందర్భంగా ఆలయ రంగ నాయకుల మండపంలో భట్టి విక్రమార్క కుటుంబానికి ఆలయ పండితులు వేదాశీర్వచనం అందజేయగా,టీటీడీ ఈఓ ధర్మారెడ్డి శేషవస్త్రం తో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను, 2024 టీటీడీ డైరీ, క్యాలండర్ ను అందజేశారు.అనంతరం ఆలయం వెలుపల భట్టి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా రెండు తెలుగు రాష్ట్రాలపై ఉండాలని స్వామి వారిని కోరు కోవడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రజలు చారిత్రా త్మకమైన అధ్భుతమైన తీర్పును ఇచ్చారని,తాను నిర్వర్తించే ఆర్థిక శాఖలో ఆర్థిక వనరులు అభివృద్ధి చెందేలా కృషి చేస్తా నన్నారు.పార్టీ పరంగా 6 గ్యారింటీలను నేరవేస్తామని భట్టి తెలిపారు.

## విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

### స్కూల్ చైర్ పర్సన్ హృదయ మేనాన్



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ చైర్ పర్సన్ హృదయ మేనాన్ అన్నారు. పోలీస్ హెడ్ అవరణలోని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి స్కూల్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు.వాలీబాల్,కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు.ఈసందర్భంగా అమె మాట్లాడుతూ.. నేటి కాలంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,అదే స్ఫూర్తితో క్రీడల పట్ల దృష్టి సారిస్తే మానసిక ఉల్లాసం,చురుకుదనం,సమయస్ఫూర్తి, పోరాట పటిమ, క్రమశిక్షణ, వంటి లక్షణాలను పెంపొందు తాయన్నారు.పిల్లల్లో శరీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢత్వం అలవాడు తుందని అన్నారు.తొలి రోజు కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు.మూడు రోజుల పాటు జరిగే క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి ముగింపు సందర్భంగా బహుమతులు అందజే యనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## జారండ్ ఎంపీని అరెస్ట్ చేసి శిక్షంచాలని, దిష్టిబొమ్మ దహనం



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు, జారండ్ కాంగ్రేస్ పార్టీ ఎంపీ ధీరజ్ సాహు ఇంటిపై, ఆదాయపుపన్ను అధికారులు దాడిచేసి 350 కోట్ల నల్లధనాన్ని స్వాధీనం చేసుకున్న సందర్భముగా, మాక్లూర్ మండల బీజేపీ నాయకులు, మంగళవారం ఎంపీ ధీరజ్ సాహు డిస్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భముగా మండల బీజేపీ నాయకులు మాట్లాడుతూ,ఎంపీ ధీరజ్ సాహు ఇంట్లో ఇంతపెద్దమొత్తం లో నల్లదనం పట్టుబడినా, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రకి అన్ని ఏర్పాట్లు చేసిన అత్యంత సన్నిహిత నమ్మకస్తుడు కావడము వలసనే,ఇప్పుడివరకు ఆయన స్పందించలేదని అన్నారు.ఇలాంటి అవినీతిపరులను వెంటనే అటెస్టు చసి శిక్షించాలని అన్నారు. కార్యక్తమములో మండల బీజేపీ అధ్యక్షులు సురేష్ నాయక్, జిల్లానాయకులు గంగోని సంతోష్, రమేష్ నాయక్, రవి యాదవ్,వివిధమోర్చల అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాలు ట్రాక్టర్ సీజ్



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలో మంగళవారం నాడు ఇటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్ ను డిప్యూటీ తహసిల్దార్ నరేష్ పట్టుకొని జరిమానా విధించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అను మతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ డ్రైవర్లకు హెచ్చరించారు.ట్రాక్టర్ డ్రైవర్లు అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తున్నారని తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు . మొరం తరలించడానికి తప్పనిసరిగా అనుమతి తీసు కోవాలని ఎవరికైనా మొరం అవసరమైతే తహసీల్ కార్యాలయంలో ముందస్తుగా అనుమతి తీసుకుని ప్రభుత్వానికి చలానా కట్టి మొరం తరించు కోవాలని సూచించారు .

## మహిళల లేబర్ ఫోర్స్ పెరుగడంతోనే అభివృద్ధి

# మహాలక్ష్మి పథకం మహిళలకు వరం





### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం టిటిడిసి లో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై స్వయం సహాయక సంఘ సభ్యులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను కేంద్ర బిందువుగా చేసుకొని మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మహిళలు వంటింటికి పరిమితం కాకుండా, సమాజంలో, ఆర్థిక వ్యవస్థ లో భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకమని ఆయన అన్నారు. వయస్సు, ఆర్థిక తేడాలు లేకుండా మహిళలందరూ ఉచితంగా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలి, విద్యావంతులు కావాలనే ప్రభుత్వ సంకల్పమన్నారు. చదువు, నైపుణ్యం, తెలివితేటలు ఉండి, ఉన్న ఊరులో సరైన ఉపాధి దొరకక, దూర ప్రాంతాలకు వెళ్లి రవాణా ఖర్చులకు భయపడి ఉపాధికి, రవాణా భారం భరించలేక ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని, ఈ పథకంతో ఈ ఇబ్బందులు పూర్తిగా తీరనున్నాయని ఆయన తెలిపారు. మహిళల లేబర్ ఫోర్స్ రోజు రోజుకు తగ్గుతుందని, పది సంవత్సరాల క్రితం 40 శాతం ఉంటే, ఇప్పుడు 21 శాతానికి చేరుకుందని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం మహిళల లేబర్ ఫోర్స్ పెరుగుతుందని, దీనితోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. చేయూత క్రింద ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల రూపాయల నుండి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 10 లక్షల రూపాయలకు పెంచినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని టి హబ్ లో 115 రకాల పరీక్షలు చేపడుతున్నట్లు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానల్లో నమూనాలు సేకరించి, జిల్లా కేంద్రంలోని టి హబ్ కు పంపుతారని, పరీక్ష ల రిపోర్టులు ఫోన్లకు వస్తాయని ఆయన అన్నారు. వైద్య రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తున్నట్లు ఆయన అన్నారు.ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో విద్యాచందన, ఆర్టీసీ ఆర్ఎం సిహెచ్. వెంకన్న, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, డీఆర్డీఏ ఏపీఎం, డిపిఎం, ఏసీ లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను చంపెందు కుట్రలు జరుగుచున్నాయి.

### నాది మరణం లేని జీవితం..

### మగదీర సినిమాల అందరిని చంపి గాని చావను.. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ శివారములో, ఆర్మూర్ నియోజకవర్గం తాజా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నిన్న క్రషర్లను సందర్శించారు. ఈ సందర్భముగా మైనింగ్ అధికారుల అనుమతులకు మించి,కొందరు కాంటాక్టర్లు ప్రజాసంపదను కొల్లగొడుతున్నారని అన్నారు. అలాగే కొందరు తనను హత్య చేయటానికి కుట్రలు చేస్తున్నారని,తనకు కొందరు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని అన్నారు. నేను ఇలాంటి బెదిరిపులకు భయపడనని, ప్రజలకు సేవచేటనికే కంకణం కట్టుకున్నాని, అంత వరకు వస్తే మగధీర సినిమా మాదిరి నన్ను భయపెట్టిన వారందరిని చంపికాని చావనని, నాది మరణం లేనిజీవితమని అన్నారు. క్రెషర్,క్వారీల సందర్శన కార్య క్రమములో ఈయనతో పాటు ఆర్మూర్ నియోజకవర్గ మండలాల బీజేపీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ముఖ్య కార్యకర్తలు.

## లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 పై అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళ శిశు, దివ్యాంగుల,వయో వృద్ధుల,ట్రాన్స్ జెండర్స్ శాఖ డి హెచ్ ఈ డబ్ల్యు ఆధ్వర్యంలో పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఐ డి ఓ సి లోని మీటింగ్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ చిత్రా మిశ్రా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సంబంధిత అధికారులకు మహిళా ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమన్ని ఉదేశించి లోకల్ కమిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళల పై లైంగిక వేధింపుల చట్టం-2013 గురించి,ఐసీ, ఎల్సి కమిటీల గురించి ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి రసూల్ బీ, లోకల్ కమిటీ చైర్ పర్సన్ నీరజ, లోకల్ కమిటీ మెంబర్ హరి ప్రసాద్, లోకల్ కమిటీ మెంబర్ డిపిఓ జయసుధ,జిల్లా లేబర్ ఆఫీసర్ యోహన్, అన్నీ డిపార్ట్మెంట్స్ నుంచి మహిళ ఉద్యోగినిలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి




### బితపస్ జిల్లా ఉపాధ్యక్షుడు రచ్చ శివకాంత్ డిమాండ్.

టైమ్స్ ఆఫ్ వార్త- -బిచ్కుంద.

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని యస్సీ వాడ ప్రాథమిక పాఠశాల లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ మండల కార్యకరణి సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, జుక్కల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తోట లక్ష్మీకాంతరావు గారికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్ మాట్లాడుతూ నూతన తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. సిపియస్ రద్దుపై చర్యలు తీసుకోవాలని, ప్రతి పాఠశాలలో స్కావెంజర్ నియామకం చేపట్టాలని, 317 జీవో బాధిత ఉపాధ్యా యులను తిరిగి వారి సొంత జిల్లాలకు పంపాలని, ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్న దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలన్నింటికీ కూడా ఉచిత కరెంటు ఇవ్వాలని, కెజిబివి లలో పని చేస్తున్న యస్ ఓ, సిఆర్టీ, పిజి సిఆర్టీ లకు రెగ్యులర్ చేయాలి. కేజీబివి పాఠశాలలో వార్డెన్ నియామకం చేపట్టాలి, కేజీబివి ఉపాధ్యాయిని లకు రెండవ శనివారం సెలవు ఇవ్వాలి. సమగ్ర శిక్ష పరిధి లో పని చేస్తున్న యం ఐ ఎస్ కో ఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్లలను, సిఆర్పీ, ఐఈఆర్టి, మెసెంజర్లు ఇతర కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి టైం స్కేల్ ఇవ్వాలని, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల లలో లేనటువంటి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేయాలని,కోర్టు లో నడుస్తున్న ఉన్న ట్రాన్స్ఫర్ పదోన్నతుల కేసు లపై అధ్యయనం చేసి బదిలీలు పదోన్నతుల పక్రియను పారదర్శకంగా చేపట్టాలని, బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్ లను రిలీవ్ చేయాలని,పెండింగ్లో ఉన్న మూడు డిఏ లను మంజూరు చేయాలని, పిఆర్సి ప్రకటించాలని,ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, అప్పటి వరకు పాఠశాలల లో ఉన్న ఖాళీలను విద్యా వాలంటీర్ లచే భర్తీ చేయాలని, అన్ని పాఠశాలలకు మన ఊరు మన బడి పథకం వర్తింప చేయాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్,మహిళా ఉపాధ్యక్షురాలు స్వరూప, తపస్ బాన్సువాడ డివిజన్ కార్యదర్శి ఎన్నావార్ రాజకుమార్,తపస్ మండల అధ్యక్షులు ఎం సంజయ్, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల సందీప్,మండల సభ్యులు సత్య, గంగామణి, భీం రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పలు అభివృద్ధి పనులను పరిశీలించనున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి డిసెంబర్ 13, 2023న ( బుధవారం) ఈ క్రింది కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉదయం 9 గంటలకు బాన్సువాడ బిఎస్సి నర్సింగ్ కాలేజ్ ని సందర్శిస్తారు. 9 గంటల 30 నిమిషాలకు బాన్సువాడ ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శిస్తారు. 10 గంటలకు బాన్సువాడ నియోజకవర్గం బారాస పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన నున్నట్లు బారాస వర్గాలు తెలిపాయి. బాన్సువాడ నియోజకవర్గం లోని బారసా ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు అందరు సకలంలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
13-12-2023


# యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం**

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సి.యస్.సి. మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాదుకు దీటుగా తమ కళాశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పలు బహుళజాతి కంపెనీలతో యమ్.ఒ.యు. ఒప్పందాలను కుదుచ్చుకొని ఆయా కంపెనీలతో విద్యార్థులు ప్లేస్మెంట్లు సాధించేందుకు అవసరమైన శిక్షణలు, అవగాహనా కార్యక్రమాలతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థులు గత సంవత్సరం ఇటువంటి విదానాల వల్ల రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్లు సాధించటం గర్వకారణం అన్నారు. తమ కళాశాలలో విశేష అనుభవం కలిగిన అధ్యాపకులను ఏర్పాటు చేసి విద్యాబోధన గావిస్తునట్లు పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు. దీనితో పాటు కళాశాలలో మంచి స్నేహితులను ఎంచుకొని వారి సలహాలు, సూచనలతో పాటు సీనియర్ల తో సత్సంబంధాలు కలిగి వారి సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. అదే విధంగా కళాశాలకు విదిగా హాజరవుతూ అధ్యాపకులు బోదించే అంశాలను నేర్చుకోవాలన్నారు. తద్వారా తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవచ్చని సూచించారు. తమ కళాశాలలో నూతన సాంకేతికతకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణం రూపొందించామని తెలిపారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలన్నారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షకు అనుగుణంగా వారి పిల్లలను తీర్చిదిదెందుకు యాజమాన్యం కృషి చేస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా|| జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్లేస్మెంట్స్ లక్ష్యంగా తమ కళాశాలలో బోధన జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా|| కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్,డా|| జె.రవీంద్రబాబు, డా|| యస్. శ్రీనివాసరావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానించిన టిఎన్జీవోస్



**టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో సన్మానించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన భూపతిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా టీఎన్జీవోస్ అధ్యక్షుడు, జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నేతికుంట శేఖర్, సహ అధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, సంఘం బాధ్యులు పోల శ్రీనివాస్, సతీష్ కుమార్, ఆకుల ప్రసాద్, జాన్ సుధాకర్, సంజీవయ్య, జాకీర్ హుస్సేన్, దినేష్ బాబు, మహేందర్, అతీక్ అహ్మద్, విశాల్, ఉమా కిరణ్, ప్రమోద్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 14న డివిజనల్ స్థాయిలో ఆటోలు బంద్

**భారీ ర్యాలీ... ఆర్డీవోకు వినతి పత్రం అందచేత.....**



**టైమ్స్ ఆఫ్ వార్త ఐ బాన్సువాడ:**

ఫ్రీ బస్ సర్వీస్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 14 గురువారం నాడు బాన్సువాడ డివిజనల్ స్థాయిలో పబ్లిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బంద్ పాటించి, బాన్సువాడ ఎస్ఎస్ఎల్ డిగ్రీ కళాశాల ముందున్న మైదానం నుండి బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన చెప్పటనున్నట్లు బాన్సువాడ పబ్లిక్ ఆటో యూనియన్ అధ్యక్షుడు భూషణ్ గౌడ్, ప్రతినిధులు మౌలానాలు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కు సమర్పించనున్నట్లు వారు పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంతోపాటు, డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఆటో డ్రైవర్లు తమ వాహనాలను ఉదయం 8 గంటలకు ఎస్ఎస్ఎల్ డిగ్రీ కళాశాల బాన్సువాడ ఆవరణ ముందు ఉన్న మైదానంలో రావాలని కోరారు. ఫ్రీ బస్ సర్వీస్ పథకం అమలు చేయడంతో ఆటో వలన జీవితం సమస్యల వలయంలో చిక్కుకుందని వారు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు అంతా కలిసి కట్టుగా ఉద్యమిస్తే తప్ప సమస్యకు పరిష్కారం లభించదని, ఈ విషయాన్ని గమనించి బాన్సువాడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా తరలివచ్చి మహాధర్నా, ర్యాలీని, విజయవంతం చేయాలని వారు కోరారు.

## పోలీస్ కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే దన్పాల్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ను అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఫ్లవర్ బొకే అందజేశారు. ఈ సందర్భంగా నగరంలో శాంతి భద్రత విషయంలో అన్ని విధాలా సహకరిస్తామని అర్బన్ శాసనసభ్యులు దన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.

## పీజీ విద్యార్థుల కోర్సు ఫీజు ప్రభుత్వమే భరించాలి

**పి డి ఎస్ యు ఆధ్వర్యంలో జీజీ కళాశాలలో ఆందోళన**




**టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

గిరిరాజ్ కాలేజ్ లో పీజీ చదువుతున్న విద్యార్థులకు కోర్స్ ఫీజు మొత్తం ప్రభుత్వమే భరించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జి జి కళాశాలలో పిడి ఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని ముట్టడించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జి జి కాలేజీలో పీజీ విద్యార్థులకు కోర్స్ ఫీజు సంవత్సరానికి రూ.36,000లు ఉండగా ప్రభుత్వం కేవలం రూ.20000లు మాత్రమే ఇస్తుందని, మిగతా రూ.16000లు సంవత్సరానికి విద్యార్థులులే కట్టాలని ప్రిన్సిపాల్ హుకుం జారీ చేశారని అన్నారు. ట్యూషన్ ఫీజు కట్టకపోతే సెమిస్టర్ ఫీజులు కట్టించుకోవడంలేదని, విద్యార్థుల నుంచి ఫీజుల దోపిడీ చేస్తూ ఒక్క డిపార్ట్మెంట్ మెంట్ కి ఇద్దరే లెక్చరర్లు పాఠాలు చెబుతున్నారని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ లు పెట్టి సరిపడా లెక్చరర్స్, ల్యాబ్ సౌకర్యాలు లేకుండా విద్యార్థుల నుంచి కట్టిన ఫీజులు ఎటుపోతున్నాయని ప్రశ్నించారు. మూడో సెమిస్టర్ సిలబస్ ఇంకా పూర్తి కాలేదని, పరీక్షల షెడ్యూలు ఇచ్చేసారని, సెలబస్ పూర్తయ్యేంత వరకు పరీక్షలు నిర్వహించద్దని డిమాండ్ చేశారు. పరీక్ష ఫీజు తేదీని పోడగించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా కోశాధికారి దేవిక, రాజు, విద్యార్థులు అఖిల, సుబుర్, నిదా, మేఘన, ప్రవీణ్, సంజీవ్, ఆకాష్, ఉమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక శాఖ రూపొందించిన తెలంగాణా స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్ పుస్తకాన్ని

**ఉప ముఖ్యమంత్రి భట్టి**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైద్రబాద్**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక ఇంధన శాఖా మంత్రివర్యులైన మల్లు భట్టి విక్రమార్క ని సచివాలయంలో పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కలసి అభినందనలు తెలిపారు. ఇంధన శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ తోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు మంత్రిని కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ రూపొందించిన తెలంగాణా స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్ అనే పుస్తకాన్ని మంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డైరెక్టర్ జి దయానందం, డిప్యూటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉండాలి

**పోచారం శ్రీనివాస్ రెడ్డి....**

**టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:**



బాన్సువాడ పట్టణంలోని మార్కండేయ మందిరంలో సోమవారం రాత్రి మార్కండేయ మందిరం నిర్వాహకులు పద్మశాలి కుల బాంధవులు నిర్వ హించిన కార్తీక దీ పోత్స వంలో బాన్సువాడ టి ఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కండేయ మందిరంలో ఎవరు ఏది తలుచుకున్న ఎవరు ఏది మొక్కిన భగవంతుడు కనికరిస్తాడు అన్నది నాకు పూర్తి విశ్వాసమని అలాంటి మందిరంలో కార్తీకదీపం చాలా శుభప్రదంగా భావిస్తున్నానన్నారు. ఎవరు ఏ పూజలు చేసిన మనిషికి కావాల్సింది మనశ్శాంతి అని, డబ్బులకన్నా ముఖ్యం శాంతి అని, ఎన్ని ఉన్నా మనశ్శాంతిని కొనుక్కోలేమని, దానిని భగవంతుడు ప్రశాంతించాల్సిందేనన్నారు. దేవుని సన్నిధిలోనే మనశ్శాంతి కలుగుతుందని మనశ్శాంతి కోసం దేవుని పూజిస్తామన్నారు ఎన్ని డబ్బులు ఉన్నా మనశ్శాంతి లేకపోతే జీవితం వృధా అని అందరం మనశ్శాంతి కోసం ఈ మందిరానికి ఈరోజు వచ్చామన్నారు. అందరికీ దేవుడు మనశ్శాంతిని కలిగించాలని కోరుతున్నాం అన్నారు. గతంలో రాజుల సైతం రెండు ప్రధాన కార్యక్రమాలు పైన దృష్టి పెట్టేవారనీ, దేశంలో దుర్భిక్షం రాకుండా ఉండేందుకు చెరువులు కట్టించేవారని పంటలు పుష్కలంగా పండాలంటే అందుకు నీరు అవసరం కాబట్టి చెరువులు కట్టించేవారని, రెండోది దుర్భరమైన సమాజం కాకుండా సన్మార్గంలో నడిచే సమాజం కావాలంటే ఆలయాలు గుళ్ళ గోపురాలు కట్టించేవారని రాజులు గతంలో ఇవే కార్యక్రమాలు నిర్వహించేవారు అన్నారు. మనకు పూర్వపు ఆలయాలు కనబడతాయి అలాగే కొన్ని ప్రదేశాల్లో పురాతన విగ్రహాలు భూమి నుండి లభ్యమవటం మనం చూస్తున్నామని, గతంలో కట్టిన ఆలయాలు శిథిలావస్థకు చేరిన తర్వాత భూగర్భము కలిసి కలిసిన వే గతంలో రాజులు ఆలయాలు నిర్మించి సమాజాన్ని ఆధ్యాత్మికత వైపు వైపు తీసుకెళ్లారు ఎప్పుడైతే సమాజం ఆధ్యాత్మికం భక్తి వైపు వెళుతుందో సమాజానికి మేలు జరుగుతుందన్నారు. బాన్సువాడను తాను ఎప్పుడు బాన్సువాడగా పిలవకుండా భక్తివాడ అని పిలిచేవాడన్నారు. బాన్సువాడలో మంచి ఆలయాలు, మంచి భక్తి, మంచి పూజలు ప్రతినిత్యం ఏదో ఒక చోట జరుగుతూనే ఉంటాయన్నారు. దేవుడు ఒక్కడే అవతారాలు వేరైనా పూజించే విధానాలు వేరైనా గమ్యం ఒకటే అన్నారు. కాబట్టి గమ్యం చేరుకోవాలంటే సమాజానికి మంచి జరగాలి మంచి పంటలు పండాలి మంచి వర్షాలు పడాలి ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో సుఖంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల సభ్యులు ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో తనకు మద్దతునిచ్చి గెలిపించారని అందుకు తాను ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు ఈ అనుబంధాన్ని మునుముందు కూడా ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ కామారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షుడుడాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ మండలం మాజీ జెడ్పిటిసి జంగం భారతి గంగాధర్, పద్మశాలి సంఘం బాన్సువాడ సభ్యురాలు ఎర్ల విజయలక్ష్మి మాతాజీ, తోపాటు పద్మశాలి సంఘం ప్రతినిధులు జల్లా కాశీనాథ్, తదితరులు, పాల్గొన్నారు..

## తల్లిదండ్రుల, సీనియర్ సిటిజన్ సంక్షేమ కమిటీ ఏర్పాటు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

తల్లిదండ్రుల, సీనియర్ సిటిజెన్ల నిర్వహణ, సంక్షేమం కోసం రూపొందించిన నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం కేంద్రం చట్టాన్ని రూపొందించింది. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వేతర సంస్థలు, సీనియర్ సిటిజెన్లతో జిల్లాస్థాయి కమిటీని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నియమించారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వివిధ శాఖల జిల్లా అధికారులు కమిటీ సభ్యులుగా నియమించారు. ఇందులో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావును కమిటీ సభ్యులుగా నియమించారు. వీరితో పాటుగా భూమన్న, రాజేశ్వర్, భారతి, మేరీ, తదితరులు ఉన్నారు. ఈ మేరకు వయోవృద్ధుల, స్త్రీ, శిశు సంకేమ శాఖ జిల్లా అధికారి షేక్ రసూల్ బి
నియామక పత్రాలను అందించారు.

## ఖమ్మం పట్టణ స్తంభాద్రి పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన




**టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం**

ఖమ్మం పట్టణ స్తంభాద్రి పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మమత హాస్పిటల్ రోడ్డు గొల్లగూడెం చెరుకూరి మామిడి తోటలో వన సమారాధన కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో పౌరోహిత బ్రాహ్మణ కుటుంబాలు సకుటుంబ సపరివార సమేతంగా సుమారుగా 600 మందిని పాల్గొన్నారు. ముందుగా కార్తీక మాసం పురస్కరించుకొని గణపతి పూజ శ్రీ లక్ష్మీ దాత్రి సమేత లక్ష్మీనారాయణ కార్తిక దామోదర పూజ వేద స్వస్తి ఆశీర్వచనము అన్నప్రసాధన మరియు ప్రముఖులకు సన్మానాలు నిర్వహించడం జరిగింది. పురోహిత సంఘం గుర్తింపు ఐడెంటి కార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం అధ్యక్షుడు మారుతీ వీరభద్ర ప్రసాద్ శర్మ , కార్యదర్శి అవధానుల కృష్ణశాస్త్రి , కోశాధికారి రంగాఉతుల దిలీప్ శర్మ మరియు కార్యవర్గ సభ్యులు సహాయ కార్యదర్శి జిలుగుల సతీష్ శర్మ , ముళ్ళపూడి గిరి శర్మ ఉపాధ్యక్షులు సరస్వతీభట్ల శ్రీధర్ శర్మ మరియు ఖమ్మం పట్టణ ప్రముఖ పురోహితులు పెద్దలు ఎడవెల్లి సత్యనారాయణ, సులసా దుర్గాప్రసాద్ శర్మ , అవధానుల రామ్మోహన్ శర్మ , అవధానుల మహదేవ్ శర్మ , ఐతపు శ్రీనివాస్ శర్మ , అవదానుల రవి శర్మ , అనిల్ శర్మ , తుంగతుర్తి యుగంధర్ శర్మ , అన్నా వజ్జుల ప్రసాద్ శర్మ , కొనకండి సాయిరాం శర్మ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో వసుధ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**అభినందించిన కరస్పాండెంట్ నితీష్ మాలు**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో గల వసుద హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ నైపుణ్య తలను ప్రద ర్శించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల మహ బూబ్ నగర్ జిల్లా లోని జడ్చర్లలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ అండర్ -17 ఇయర్స్ బాల బాలికల టోర్నమెంట్లో వసుధ హై స్కూల్ విద్యార్థులు డి.గీతిక,గరీమా పనిసారి జిల్లా జట్టు తరఫున ప్రాతి నిధ్యం వహించి జిల్లా జట్టును రన్నర్ అప్ స్థానంలో నిలబెట్టడం గమనార్హం.అదే విధంగా కరీంనగర్ జిల్లా పెద్దపల్లి మండలంలో నిర్వ హించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-14 బాల బాలికల హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో వసుధ హైస్కూల్ విద్యా ర్థులు వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు.తమ పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పాఠశాల కరస్పాండెంట్ నితీష్ కుమార్ మాలు సర్టిఫికెట్ మెడల్ తో ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ అంత ర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో ఏవో దీపక్ మాలు, వ్యాయామ ఉపా ధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
13-12-2023
4

# ఆమె అడవిలో సీతక్క..! నేడు తెలంగాణలో మంత్రి



**- నిస్వార్థ సేవకురాలు మంత్రి సీతక్క...!**

**- గుమ్మడి లక్ష్మీనారాయణ ఆదివాసి రచయితల వేదిక**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

గత ముప్పై ఐదేళ్ల క్రితం ఆదివాసుల సమస్యలను ఎదిరించడానికి అడవిబాట పట్టిన 'ఆమె' నేడు అధికార పార్టీ పక్షంలో ఒక ముఖ్యమైన పాలనాదీశురాలు. తెలంగాణ రాజకీయ చరిత్రలో ఆమె మకుటం లేని మహారాణిగా నిలిచింది. నేటి ప్రభుత్వంలో ఆమె తెలంగాణ కేబినెట్ మంత్రి. ఆమె పేరే ధనసరి అనసూయ అలియాస్ సీతక్క. డిసెంబర్ 7నహొమూడో శాసన సభలో కొలువుదీరిన ఆమె మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణహొశాసనస భలోనే ఇప్పటివరకు సీతక్క తొలి ఆదివాసీ మంత్రి కావడం విశేషం. ములుగు ప్రజలకే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సీతక్కగా సుపరిచితమైన డాక్టర్ ధనసరి అనసూయ. రాజకీయ రంగంలో అంచెలు అంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా కొలువుదీరారు.డాక్టర్ అనసూయ నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించింది. ఆదివాసీ కోయతెగకు చెందిన ఆమె ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు దగ్గరలోని జగ్గన్నగూడెం లో ధనసరి సమ్మక్క, సమ్మయ్య దంపతులకు 1971, జులై 9 న జన్మించింది. బాల్యం నుంచి బాగా చదుకోవాలని పట్టుదలతో బడికి వెళుతున్న సందర్భంలో ఆమెకు కొన్ని ఆటంకాలు వెంబడించాయి. తన 14 ఏళ్ళ వయసులోనే అన్నయ్య సాంబయ్య ను పోలీసులు అకారణంగా ఎన్ కౌంటర్ చేశారు. ఈ సంఘటనతో కలత చెందిన ఆమె ప్రజా వ్యతిరేక శక్తులను ఎదిరించడానికి 1988లో అన్నల బాట (అడవి దారి) పట్టింది. అప్పుడే ఆమె అడవిలో 'సీతక్క' గా మారింది. కొన్నాళ్ళ తర్వాత పోలీసుల చేతికి చిక్కి కొద్ది రోజులు జైలు జీవితం గడిపింది.జైలు నుండి విడుదలయ్యాక ఇంటర్, డిగ్రీ దూరవిద్య ద్వారా పూర్తి చేసుకొని అప్పటి పరిస్థితులను బట్టి మళ్ళీ బుల్లెట్ పట్టింది. పీపుల్స్ వార్ ఉద్యమంలో కమాండర్ స్థాయికి ఎదిగింది. తన సహచరుడు అయిన కొత్తగూడ మండలం మోకాళ్లపల్లికి చెందిన కుంజా రామును పెళ్లి చేసుకుంది. కుమారుడు సూర్య జన్మించాక అమ్మమ్మ ఇంట్లోనే పెట్టి ఉద్యమాన్ని, కుటుంబాన్ని వేరుగా చూసింది. 2001 లో పీపుల్స్ వార్ ను వీడి ప్రజా జీవితంలోకి ప్రవేశించింది. తన కుటుంబాన్ని చూసుకుంటూనే ప్రజా సమస్యల పరిష్కారానికి బ్యాలట్ వైపు మొగ్గు చూపింది. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ములుగు (ఎస్టీ ) టికెట్ ను సీతక్క కు కేటాయించారు. రాజకీయ అనుభవం లేనికారణంగా తొలిసారిగా ఓడిపోయింది. 2009 లో మహాకూటమి నుండి తన నియోజకవర్గం లోని ప్రజలందరికి చేరువై ఎమ్మెల్యే గా గెలిచి ప్రతిపక్షంలోనూ ప్రజా పోరాటాన్ని కొనసాగించింది. తెలంగాణ అసెంబ్లీ లో ఆదివాసీల తరఫున అటవీ హక్కులు, గూడేలా అభివృద్ధి గురించి ప్రశ్నించే గొంతుకగా మారింది. మరోవైపుహొఎల్.ఎల్. బి, చదువు పూర్తి చేసుకుంది.హొహొ2017 కాంగ్రెస్ పార్టీలో చేరినహొసీతక్కకు ఏ ఐ సి సి అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఏ ఐ సి సి కమిటీలో కార్యదర్శి గా నియమించారు. మొక్కవోని దీక్ష లాగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ మరోపక్క ఉస్మానియా యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్స్ లో " తెలంగాణకు గొత్తి కోయలు వలస రావడానికి గల సామాజిక అంతరాలు " అనే అంశం మీద పి. హెచ్. డి పట్టా పొందినారు. ఎమ్మెల్యే గా ఉంటూ డాక్టరేట్ పొందిన తొలి ఆదివాసీ మహిళ మరియు డాక్టర్ సీతక్కగా రికార్డ్ సొంతం చేసుకున్నారు.హొ2019 - 20 మధ్య కరోనా మహమ్మారికి కకావికలమైన ఆదివాసులు మంగపేట, వెంకటాపురం పరిధిలోని అడవిలో నిరాశ్రయులుగా మిగిలారు. బంధాలు, బంధుత్వాలు తెగిపోయిన పరిస్థితుల్లోనూ "నేనున్నా" నంటూ కాలినడక నడుస్తూ గొత్తికోయలను ఆదుకున్నది ఈ సీతక్క.హొఈ ఏడాది ఆగస్టులోహొ భారీ వర్షాలకు ములుగు నియోజకవర్గం లోని ఏటూరునాగారం మండలం మల్యాల, కొండాయి, దొడ్ల తదితర ఆదివాసీ గ్రామాలు నీట మునిగాయి. అలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్ష నాయకురాలి హోదాలోనూ పునరావాస సేవలు స్వశక్తితో అందించారు. ప్రభుత్వం నుండిహొఆదివాసులకు ఎలాంటి సహాయం అందలేదు. అక్కడి జనాలని కదిలిస్తే " మాతరం లోహొకాకతీయుల ఆరాచకాలపై తిరగబడ్డ వీరవనితలు సమ్మక్క సారక్కలను చూడలేదు కాని ప్రజా సమస్యలపై వీరోచితంగా పోరాడుతూ నేడు తెలంగాణ సేవకురాలిగా నిలిచిన సీతక్క ను చూడటం తమ అదృష్టంగా భావిస్తున్నామ" ని ఆదివాసులు, గిరిజనేతరులు సైతం పేర్కొనటం విశేషం. భవిష్యత్తులోనూ మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో యావత్తు తెలంగాణ ప్రజలకు సేవ చేస్తారని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు.



## స్టేట్ లెవెల్ టైక్వాండో టోర్నీ పరిశీలకులుగా ఈశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాకు చెందిన ఈశ్వర్ టోర్నీ పరిశీలకులుగా నియమితులయ్యారు. హైదరా బాదు లోని సరూర్ నగర్ స్టేడియంలో ఈనెల 14 నుంచి 16 వరకు 67వ రాష్ట్ర స్థాయి అండర్ 19 థాయికాండో పోటీలు నిర్వహించ నున్నారు.ఈ టోర్నమెంట్ కు రాష్ట్ర పరి శీలకులుగా ఆలూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపా ధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న ఈశ్వర్ పరీక్షలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. నరేందర్ ప్రత్యే కంగా అభి నందించారు. అదేవిధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిజామా బాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగీత్ రావు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్య దర్శులు టీ. విద్యా సాగర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, పేట సంఘం బాధ్యులు, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు

## జాతీయ స్థాయి విలువిద్య పోటీలకు మద్దుల శ్రీనిక



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాకు చెందిన మద్దుల శ్రీనిక జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైంది. జిల్లాలోని డొంకేశ్వరం మండలం తొండాకూర్ గ్రామానికి చెందిన ప్రముఖ జాతీయ స్థాయి క్రీడాకారుడు మద్దుల మురళీ కుమార్తె మద్దుల శ్రీనిక విలువిద్యలో అండర్ 14 విభాగంలో గుజరాత్ రాష్ట్రంలోని నదియాడ్ లో ఈ నెల 13,14, తేదీలలో నిర్వహించనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయస్థాయి ఆర్చరీ ఛాంపియన్షిప్ లో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతినిత్యం వహించనుంది. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ క్రీడా సంఘాల బాధ్యులు శ్రీనికను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## హైకోర్టు ఆదేశాలు బేఖాతర్

**అమరావతి,డిసెంబర్12 :** కోర్టు ఆదేశాలు పాటించకపోవడంతో మున్సిపల్ కమిషనర్‌కు ఎపి హైకోర్టు నెల రోజులు జైలు శిక్షతో పాటు రెండువేల రూపాయల జరిమానా విధించింది. గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా కీర్తి చేకూరి పని చేస్తున్నారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని యడవలి వారి సత్రాన్ని అక్రమంగా ఆక్రమించుకొని లీజు చెల్లించకుండా స్కూల్‌ను నడుపుతున్నారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పిటిషనర్‌లకు రూ.25 లక్షలు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను మున్సిపల్ కమిషనర్ కీర్త అమలు చేయలేదు. దీంతో పిటిషనర్ మరోసారి హైకో ర్టును ఆశ్రయించడంతో కోర్టు ధిక్కరణ వ్యాజ్య ంపై హైకోర్టు విచారణ చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ కీర్తికి నెల రోజుల జైలు శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధించింది.

## రాజేందర్ రెడ్డికి రెండు గోల్డ్ మెడల్స్

**ఘనంగా సన్మానించిన మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి రెండు ఈవెంట్లలో గోల్డ్ మెడల్స్ సాధించారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల పాలిటెక్నిక్ గ్రౌండ్లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో రాజేందర్ రెడ్డి 60 ఏళ్ల పై వయసు కేటగిరీలో ప్రాతినిధ్యం వహించారు. అయితే షార్ట్ పుట్ త్రో లో పది మీటర్ల పై దూరంలో విసిరి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. అదేవిధంగా జావలిన్ త్రోవలో సైతం తనదైన శైలిలో ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సొంతం చేసుకున్నాడు. దీంతో ఈనెల 30, 31 తేదీలలో హైదరాబాదులో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీను నాయక్ చేతుల మీదుగా శాలువాతో సత్కరించి మెడల్స్, సర్టిఫికెట్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బద్దం గోపిరెడ్డి, నిర్వహణ కార్యదర్శి కె.వి. కిరణ్ కుమార్, కోశాధికారి నీతారెడ్డి, రేఖా రాణి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి సంగీతరావు, ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జుక్కల్ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన , జుక్కల్ నియోజకవర్గ పోలీస్ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త- బిబిచ్కుంద.

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ నూతన శాసనసభ్యులుగా బాధ్యతలు స్వీకరించి బిచ్కుంద మండలం కి చేరుకున్న శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావును బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ కృష్ణ తో పాటు పిట్లం ఎస్సై విజయ్ కొండ, మద్నూర్ ఎస్సై కిష్టారెడ్డి, బిచ్కుంద ఎస్సై మురళి, జుక్కల్ ఎస్సై సత్యనారాయణ, పెద్ద కొడప్గల్ కోనారెడ్డి, నిజాంసాగర్ ఎస్సై రాజేశేఖర్ పాల్గొని నూతన ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేసి పూలబోకెను అందజేశారు.

## ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**





టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం


జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి చేపడుతున్న భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, ఇరిగేషన్, మూడవ రైల్వేలైన్ భూసేకరణ, పనుల పురోగతిపై కలెక్టర్, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఇంకా పూర్తి చేయవలసిన పనులు, పరిహారం చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ, కెనాల్ పనులు, రైతులకు పరిహారం చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మూడవ రైల్వేలైన్ భూసేకరణ, రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణంకు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీకి సంబంధించి రేజర్ల, కిష్టారం, ఎర్రగుంట గ్రామాలలో భూసేకరణ పూర్తి చేసి సింగరేణి సంస్థకు అప్పగించాలన్నారు. పెండింగ్ భూసేకరణ నోటిఫికేషన్ అవార్డు, పరిహారం చెల్లింపు ప్రక్రియకు చర్యలు చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు జి. గణేష్, యస్. అశోక్ చక్రవర్తి, ఖమ్మం జాతీయ రహదారుల శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి. దుర్గాప్రసాద్, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాసులు, రైల్వే శాఖ డిప్యూటీ సీ.ఈ. నాయుడు, రహదారులు, భవనాల శాఖ ఇ.ఇ. శ్యాంప్రసాద్, నేషనల్ హైవేస్ ఇ.ఇ. యుగంధర్, సింగరేణి జనరల్ మేనేజర్ సాలెంరాజు, తహశీల్దార్లు, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ బి. రంజిత్ కుమార్, నేషనల్ హైవేస్, ఇర్రిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చట్టసభలలో ప్రజా సమస్యలపై వారి గొంతుక వినిపిస్తా : కూనంనేని

**ఖమ్మంలో భారీ విజయోత్సవ ర్యాలీ**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం





తెలంగాణా రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది ఉద్యమ పార్టీ తరపున తాను గెలవాలని కోరుకున్నారని వారి ఆకాంక్షే కొత్తగూడెంలో నాగెలుపు అని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. చట్టసభలలో ప్రజా సమస్యలపై వారి గొంతుక వినిపిస్తానన్నారు. మంగళవారం కూనంనేని సాంబశివరావు గెలుపును పురస్కరించుకొని విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక ఎం.బి. గార్డెన్స్లో అభినందన సభ జరిగింది. శ్రీశ్రీ విగ్రహం నుంచి ప్రారంభమైన మోటారు సైకిల్ ర్యాలీ రోటరీనగర్, ఇల్లెందు క్రాస్ రోడ్, జెడ్పీసెంటర్, మయూరి సెంటర్ కాలువ ఒడ్డు, ఎఫ్.సి.ఐ బైపాస్ మీదుగా ఎం.బి. గార్డెన్స్కు చేరుకుంది. ర్యాలీ మార్గంలో శ్రీశ్రీ, జ్యోతిరావుపూలే, అంబేద్కర్, నల్లమలగిరిప్రసాద్ విగ్రహాలకు కూనంనేని, సి.పి.ఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పదేళ్ళ టి.ఆర్.ఎస్.పాలన చూసిన తరువాత ఎలాగైనా ఈదుర్మార్గపు పాలనను అంతం చేయాలని ప్రజలు భావించారన్నారు. కమ్యూనిస్టుపార్టీ భావజాలం అధికంగా ఉన్న ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఏకపక్ష విజయం లభించిందన్నారు. బొగ్గుగని ప్రాంతాలలో కమ్యూనిస్టుల పోరాట ప్రాంతాలలో ఘనీయమైన అధికృత లభించిందన్నారు. కాంగ్రెస్, సిపిఐ పొందికతతోసానుకూల ఫలితాలొచ్చాయన్నారు. ఒక స్థానం తీసుకొని పొత్తుకుదుర్చుకునే విషయంలో కొంత తటపటాయించాము కానికమ్యూనిస్టుపార్టీ ఉద్యమ అభిమానులు శ్రేయోభిలాషులు చట్టసభల్లో కమ్యూనిస్టు గొంతుక కావాలంటే తప్పదని సూచించారని వారి ఆకాంక్షలకనుగునంగానే ఫలితం వచ్చిందని కూనంనేని తెలిపారు. సి.పి. ఎం సైతం మెజార్టీస్థానాల్లో కాంగ్రెస్ పార్టీని బలపరిచిందని, సి.పి.ఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి కాంగ్రెస్ ను బలపరిచే విషయాన్ని బహిరంగానే వెల్లడించారన్నారు. ఓట్లు తగ్గినా భావజాలం పదిలమేనని కమ్యూనిస్టుల శక్తిని మారిన ఎన్నికల రాజకీయాలలో ఓట్లతో పోల్చవద్దని కూనంనేనిసూచించారు. కమ్యూనిస్టులెప్పుడు రాజకీయ వృత్తిని పవిత్రంగానే చూస్తారని పదవులకోసం, ఆర్థిక వ్యవహారాలకోసం రాజకీయాలు చేయరని, ప్రజల పక్షానే రాజకీయాలు చేస్తారన్నారు. రాజకీయాలంటే ఏహ్య భావం కలుగుతుందన్నారు. అందుకే కమ్యూనిస్టుపార్టీ దామాషా ప్రతిపదికన ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తున్నదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలతోపాటు ప్రజలు ముఖ్యంగా కాంగ్రెస్, టీడీపీ,సి.పి.ఎం, ప్రజాపంథా, టి.జె.ఎస్ పార్టీల కార్యకర్తలు గెలుపు కోసం కృషిచేశారన్నారు. ఈగెలుపు చీకట్లో వెలుగురేఖల వామపక్ష ఉద్యమానికి కనిపించిందని అందుకే సంబురాలు జరుపుకుంటున్నారన్నారు. ప్రజాప్రతినిధిగా కమ్యూనిస్టుపార్టీశాసనసభ్యునిగా ఎప్పుడు తప్పు చేయనని కూనంనేని స్పష్టంచేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బాధ్యతయుతమైన విపక్షంగా పనిచేస్తామని, ప్రజల పక్షాన నిలబడతానని కూనంనేని తెలిపారు. కూనంనేని ని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, వివిధసంఘాలు, సంస్థలు, పలువురు ప్రముఖులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈసభలో కాంగ్రెస్పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, పి.సి.సి. లిసభ్యులు రాయల నాగేశ్వరరావు, సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వరరావు, సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు, సి.పి.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, దూసరి గోపాలరావు, సిద్దినేని కర్ణకుమార్, వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు భారీ ర్యాలీ సాంబశివరావు విజయోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో చేరుకున్న సిపిఐ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. శ్రీశ్రీ సర్కిల్ నుంచి కాలువ ఒడ్డువరకు వైరా రోడ్ మొత్తం అరుణావరణాన్ని పులుముకుంది. ఎటుచూసినా ఎర్రజెండాల రెపరెపలే కనిపించాయి. కార్యకర్తల నినాదాలతో పురవీధులు ప్రతిధ్వనించాయి. శాసనసభ్యునిగా ఎన్నికై తొలిసారి ఖమ్మం జిల్లాకు వచ్చిన కూనంనేని పలువురు అభినందించారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, చాంబర్ ఆఫ్ కామర్స్, గ్రానైట్ అసోసియేషన్, కాంగ్రెస్, సి.పి.ఎం, టీడీపీ, వివిధపార్టీల నేతలు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పూలమాలు, శాలువాలతో సన్మానించారు. పట్టణ ప్రముఖులు డాక్టర్ పి. గోర్కీ, చెరుకూరి కృష్ణమూర్తి, చిన్నికృష్ణారావు, వేజర్లసురేస్, నవీన్, పోట్ల మాధవరావు, గరికపాటి వెంకట్రావు, ఉప్పల వెంకటరమణ, డాక్టర్ యలమంచలి రవీంద్రనాద్, డాక్టర్ బాగం కిషన్రావు, డాక్టర్ జి. వెంకటేశ్వరరావు, డాక్టర్ సి. బారవి ఎస్.టి.యు నాయకులు సామినేని సురేష్ తదితరులున్నారు.

TIMES OF VARTHA (13-12-23)fff_times of varha main (13-2).qxd 12/13/2023 6:05 AM Page 5



# ప్రజా జీవితంలోకి మళ్లీ రండి.. ప్రతిపక్ష పాత్ర పోషించండి

**ఆర్మూర్ నియోజకవర్గంలో భయానక వాతావరణం సంతరించుకుంది**

**వేళాపాల లేకుండా మద్యం, గంజాయి విక్రయాలు**

**ప్రజల ఆస్తులను కొల్లగొట్టిన అన్నింటిని రికవరీ చేస్తాం**

**జీవన్ రెడ్డి పై ఎలాంటి వ్యక్తిగత ద్వేషం లేదు**

**ఆర్మూర్ ప్రాంతం ప్రకృతి వాతావరణంలో సేదదీరాలి**

**పరిమితికి మించి పేలుళ్ల కారణంగానే మహిళల గర్భాలు విచ్ఛిన్నం**

**ప్రజలు ఇచ్చిన బాధ్యతతో క్వారీలన్నీ జరుగుతా.. అక్రమాలను అరికడతా**

**ప్రజల కోసం చౌకీదారు పని చేస్తా.. రెండు నెలలు మాత్రమే కాదు.. ఐదు సంవత్సరాలు అదేపనిగా ఉంటా**

**హక్కులను కాపాడుకోవడంలో ప్రశ్నించే గొంతుకగా ప్రజలు ముందుండాలి**

**అఖండ జ్యోతి వెలిగించాను.. అక్రమార్పణ జరుగుతూనే ఉంటుంది**

**మీడియాతో ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




గత ప్రభుత్వ పాలనలో ఆర్మూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరాచక పాలన కారణంగా నియోజకవర్గమంతా భయానక వాతావరణం సంతరించుకుందని దీనిని రూపుమాపి ప్రజల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా ముందుకు వచ్చానని ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. తనపై ప్రాణహాని ఉందని భయంతో పోలీసుల నుంచి రక్షణ కోరుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రానికి ఆయన విచ్చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కాగితాల కోసం ప్రకృతి సంపదను చంపుకునే సంస్కృతిని నిర్మూలించడమే తన కర్తవ్యం బాధ్యతగా ప్రయత్నం చేస్తున్నాను అన్నారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే చేసిన అరాచకాలను, వారి అనుచరులు చేసిన ఆగడాలను తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో వారు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమే అయినప్పటికీ ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుక వేసేది లేదని ఆయన హెచ్చరించారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగానే ఉన్నాను అన్నారు. వారి పాలనలో ప్రశ్నించిన వారిపై ఎఫ్ ఐ ఆర్ చేయడమే కాకుండా వారిపై టిప్పర్లు ఎక్కించి హత్యకు గురిచేసిన సందర్భాలు ఉన్నాయని, అలాంటి బెదిరింపులు కొనసాగుత ున్నప్పటికీ వాటికి భయపడేది లేదన్నారు. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్యేగా విజయం సాధించిన మరు క్షణం నుంచే ప్రారంభమైందని, దీంతో అఖండ జ్యోతి వెలిగించాలని అక్రమార్పణ జరుగుతూనే ఉంటుందని ఆయన అన్నారు. అయితే ఇటీవల మాదాపూర్ వద్ద ఉన్న వారిని సందర్శించిన సందర్భంలో సుమారు 20 నుంచి 50 మంది గర్భవతులు పరిమితికి మించిన పేలుళ్ల కారణంగా వారి గర్భాలు విచ్ఛిన్నమైన దుస్థితి నెలకొందన్నారు. అంతేకాకుండా 10 ఫీట్ల లోతు అని చెప్పి 100 ఫీట్ల లోతు వరకు తవ్వకాలు అక్రమంగా జరుపుతున్నారని అన్నారు. ఇవన్నీ సైతం ప్రభుత్వ కనుసన్నుల మేరకు, అధికార ఆధిపత్యంతో దుర్వినియోగం జరిగిందన్నారు. పరిమితికి మించిన పేలుళ్ల కారణంగా అమాయక నిరుపేద గర్భవతులు గర్భాన్ని కోల్పోయిన దుస్థితి కారణంగా వారి ఉసురు పోసుకున్నారన్నారు. గర్భంలోనే బిడ్డ జీవం పోసుకోకుండానే విచ్చినం కావడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఆ బిడ్డలు జన్మించే అదృష్టం కూడా ఆ తల్లులు కోల్పోతున్న దుస్థితి మన పరిధిలోనే కనిపించడం చాలా బాధాకరమన్నారు. ఆ బిడ్డలు జన్మించి ఉంటే ఉన్నత స్థాయిలో వారు గుర్తింపు పొందే వారిని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ మైనింగ్ పేలుళ్లతో ఎంతోమంది గుండెపోటుతో మరణించిన సందర్భాలు సైతం లేకపోలేదన్నారు. ప్రకృతి సంపదలు జీవిస్తున్న వారిని సైతం బ్రతకనీయకుండా స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక ప్రజలను బలిగొంటున్నారన్నారు. చట్టాన్ని చుట్టం చేసుకుని దొరికింది దోసుకుంటున్న ఈ ఆగడాలను తాను ఒప్పుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అవకాశం ఉన్నంత వరకు అన్వేషిస్తూ ఇలాంటి వాటిని అరికడుతూనే ఉంటానన్నారు. ఇకపోతే అక్రమంగా కబ్జా చేసుకుని ఆర్టీసీ భూమిలో పెద్ద భవనాన్ని వ్యాపార సముదాయాన్ని నిర్మించడంలో ఆ నిర్మాణం కోసం చేసిన ఖర్చు ఎవరిది అని ప్రశ్నించారు. అందుకు ఉపయోగించిన ఇటుక, ఇసుక, సిమెంట్, స్టీల్ ఇవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. ప్రజాధనం, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తే ఊరుకునే పరిస్థితి లేదన్నారు. అంతేకాకుండా ఆ వ్యాపార సముదాయం నిర్మించిన అందుకు వినియోగించుకునే విద్యుత్తు సైతం చెల్లించకుండా విద్యుత్ శాఖకు నష్టం కలిగించిందన్నారు. ఈ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలో కోలుకోవాలని భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు. అంతేకాకుండా ఈ పది సంవత్సరాలు పాటు మీ దత్తపుత్రుడు తమ ప్రాంతానికి పూర్తి అన్యాయం చేశాడని, తమ నిధులను మీ అల్లుడు కొడుకు మీరంతా కలిసి గజ్వేల్, సిరిసిల్లకు తీసుకెళ్లారని వాటన్నిటిని తిరిగి ఇచ్చి ఆర్మూర్ ప్రాంతాన్ని తమ తమ నియోజకవర్గాల లో చేసిన అభివృద్ధి మాదిరిగానే ఇక్కడ అభివృద్ధి చేయడంతో పాటు అక్రమాలను అరికట్టాలన్నారు. అదేవిధంగా ప్రతి క్వారీలలో తిరగడమే తన లక్ష్యంగా అక్రమాలను అరికట్టడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలిపించుకున్న ఈ నియోజకవర్గ ప్రజలు తనకు వాచ్మెన్ గా బాధ్యతలు ఇచ్చారని వారి విలువలను కాపాడుకోవడంతో పాటు కేవలం నెల రెండు నెలల ముచ్చట కాకుండా ఈ ఐదు సంవత్సరాల పాటు ప్రజల ఓటు విలువను కాపాడుతానన్నారు. ఇకపోతే ఓడిపోయిన ఇద్దరు ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, వినయ్ రెడ్డి ఇద్దరు ఒకటయ్యారని.. వారి బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని, ప్రజలను నమ్ముకున్నాను.. ప్రజలు ఓటు వేసి గెలిపించారు కాబట్టి భగవంతుని దయవల్ల ప్రజల ఆకాంక్ష మేరకే పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వెంట నియోజకవర్గ నాయకులు, ప్రజలు ఉన్నారు.


# అర్బన్ ఎమ్మెల్యేకు ఎంప్లాయిస్ జేఏసీ సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా ను ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయనను తన కార్యా లయంలో ఎంప్లా యిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్క రించి ఫ్లవర్ బొకే అంద జేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శేఖర్, నారాయణ రెడ్డి, పోల శ్రీనివాస్, సతీష్ కుమార్, ఆకుల ప్రసాద్, జాన్ సుధాకర్, సంజీవయ్య, జాకీర్ హుస్సేన్, దినేష్ బాబు, మహేందర్, అతీక్ అహ్మద్, విశాల్, ఉమా కిరణ్, ప్రమోద్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# 16న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వ హించనున్నట్లు అసోసి యేషన్ కార్యదర్శి రాజా గౌడ్ తెలిపారు. ఈ ఎంపికలు నాగారంలోని రాజారాం స్టేడియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఇంటర్ డిస్టిక్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల కోసం 14, 16 ఇళ్లలోపు బాల బాలికలకు ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని అధ్యక్ష కార్య దర్శులు రత్నాకర్ నరాల, రాజా గౌడ్ తెలియజేశారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరిచిన అథ్లెట్లను వచ్చే నెలలో గుజరాత్ రాష్ట్రంలో జరిగే అథ్లెట్ చాంపియన్షిప్ కు పంపుతామన్నారు. జిల్లాస్థాయిలో ప్రాతినిధ్యం వహించేవారు ఈనెల 14వ తేదీ సాయంత్రం ఆరు గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే పార్టి సిపేషన్ సర్టిఫికెట్స్ అంద జేయబడుతుందని అన్నారు. అండర్ 14, 16 ఈవెంట్స్ 60 మీటర్లు, 600 మీటర్లు, లాంగ్ జంప్, హాయ్ జంప్, షాట్ పట్, కిడ్స్ జావిలిన్ ఈవెంట్లలో పోటీలు ఉంటాయన్న. మిగతా వివరాలకు 9989040776 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

# ఆధ్యాత్మిక దైవ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఉపశమనం, మానసిక శాంతి



**22 న జరిగే గ్రాండ్ క్రిస్మస్ ఉత్సవం ను జయప్రదం చేయండి....వ్యవస్థాపక అధ్యక్షుడు తగరం అనిల్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ముషీరాబాద్ క్రిస్టియన్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు డిసెంబర్ 22న టి.ఆర్.టి క్వార్టర్స్, రాంనగర్ నందు నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు తగరం అనిల్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. 11వ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 22న క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఇందులో లైవ్ మ్యూజిక్, క్రిస్మస్ కారోల్స్, గాల కేక్ కటింగ్ అనంతరం ప్రేమ విందు ఉంటుందని తెలిపారు. అధ్యక్షుడు తగరం అనిల్ మాట్లాడుతూ నేడు ప్రతీ ఒక్కరు బిజీ బిజీ జీవితాలతో గడుపుతూ మానసికంగా, శారీరకంగా ఆందోళన పాలవుతున్నారని అందుకు ఇలాంటి ఆధ్యాత్మిక దైవ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఉపశమనం, మానసిక శాంతి పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా బైబిల్ మిషన్ ఆఫ్ ఇండియా, ఏపీ అధ్యక్షుడు రేవ్. డా. పి. సంజీవ రావు, హాజరై దైవ వాక్యం బోధించనున్నట్టు పేర్కొన్నారు. గౌరవ అతిథులుగా బిషప్ విల్సన్ సింగం, బిషప్ ముక్కల భాస్కర్, ప్రేయర్ పవర్ చర్చ్ వ్యవస్థాపకులు రేవ్. శ్యామ్అబ్రహం, యూపిఎఫ్ వ్యవస్థాపకురాలు సిస్టర్. జాయ్ చేరియన్ ఇంకా పలువురు ముఖ్యులు పాల్గొన్ననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయవలసిందిగా కోరారు. అనంతరం క్రిస్మస్ ఉత్సవానికి సంబంధించిన గోడ పత్రికను ఫెలోషిప్ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి. పాల్, కే ప్రసన్న రావు, డామిక్, కే మాధవ్, నేత శ్రీను, అస్లాం, వెలగి శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ, సాధన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల, బాలుర రామారెడ్డి మండల కేంద్రం లో సున్న నుండి 18 సంవత్సరాల బాల బాలికల రక్షణ, సంరక్షణ గురించి మంగళవారం అవగాహన కల్పించారు. ఐ యస్ ఆర్ డి స్వచ్ఛంద నిర్వాహకులు అమృత రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోందని, సామాజిక మాధ్యమాల ద్వార బాల బాలికలు అప్రమత్తం గా లేకపోతే సైబర్ క్రైమ్ నేరాలు, ఫేస్ బుక్, ఇన్స్ టాగ్రామ్, స్నాప్ చాట్ వంటి సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో సందేశాలు, వీడియో కాల్ లు చేయ కూడదు. ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపితే తెలియని వ్యక్తులని అమోదించకూడదని, వ్యామోహం ఆకర్షణల పలితంగా తెలిసి తెలియని వయస్సులో బాల బాలికలు సమస్యల్లో చిక్కుకుంటున్నారని తెలిపారు. సాధన ఆర్గనైజేషన్ కౌన్సిలర్ రవళి మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికల కు జరుగుతున్న హింసల గురించి బాలల హక్కుల గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయడం నేరం ఒకవేళ చేసిన చట్ట రీత్యా నేరం, బాల కార్మికులు, బడి బయట పిల్లలు కనిపించిన చూసిన బాల్య వివాహాలు జరిగితే టోల్ ఫ్రీ నంబర్ 1800102722 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మండల విద్యాధికారి యుసెఫ్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణ దేశంలో పెద్ద మొత్తం లో జరుగుతుంది. మనం అందరం కలిసి కట్టుగా ఉండి అక్రమ రవాణకు గురి కాకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు శ్రీనివాసన్, సురేఖ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్‌ను సందర్శించిన జిల్లా ఉన్నతాధికారి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



కామా రెడ్డి జిల్లా రామరెడ్డి మండల కేంద్రంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి ప్రాథ మిక వ్యవ సాయ సహకార సంఘంను జిల్లా అధికారి సింహాచలం మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొ సైటీ చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన చేసినందుకు సిబ్బందిని అభినందించారు. సొసైటీ చైర్మన్ మద్రి సదాశివరెడ్డి డిసిఓ ను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరి భైరయ్య, సూప రింటెండెంట్ భూమయ్య, క్లస్టర్ ఆఫీసర్ నగేష్, సిబ్బంది లింగ మూర్తి, గంగ రాజు, బైరేష్, నవీన్, రాజు, నబీ, చందు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ను హైదరాబాదులోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా రామరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించి పలు అంశాలపై చర్చించారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పోసానిపేట సర్పంచ్ గిరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంబయ్ ప్రసాద్ కలిశారు. గతంలో రావలసిన రేకుల సత్యంకు సీఎం రిలీఫ్ ఫండ్ గురించి సంబంధించిన విషయాన్ని నూతన ఎమ్మెల్యేకు గుర్తుచేశారు.

# ఆర్టికల్ 370 పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమైంది

**బిజెపి కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమాన్లు యాదవ్**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కేంద్ర ప్రభు త్వం ఆర్టికల్ 370 రద్దు చేయ డానికి సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటి షన్లపై సుప్రీం కోర్టు తాజాగా వెలు వరించిన తీర్పు చారిత్రాత్మక మైందని భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధి కార ప్రతి నిధి చందూరి హను మాన్లు యాదవ్ మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుప్రీం కోర్టు వెలువ రించిన తీర్పులో ఆర్టికల్ 370 రద్దు చేయడం అనేది కేంద్ర ప్రభుత్వం పరిధిలో తీసుకున్న నిర్ణయం అని తేల్చి చెప్పడంతో పాటు, పార్లమెంటు నిర్ణయాన్ని కొట్టి పారేయలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర చూ డ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బెంచ్ తీర్పు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు . కేంద్ర ప్రభుత్వ నిర్ణయం లో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిందని పేర్కొన్నారు . ఆర్టికల్ 370 యుద్ధ నేపథ్యంలో కుదురుచుకున్న తాత్కాలిక ఏర్పాటు మాత్రమే అని, జమ్మూ కాశ్మీర్‌కు సర్వభౌమాధికారం లేదని, భారత రాజ్యాంగంఫైనల్ అని స్పష్టం చేసిందని పేర్కొన్నారు .సెప్టెంబర్ 30, 2024 లోగా జమ్మూ కాశ్మీర్లో ఎన్ని కలు నిర్వహించాలని ఆదేశించిందని ఆయన పేర్కొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం..

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుర్గారాణి..**

టైమ్స్ఆఫ్ వార్త - కూకట్పల్లి



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న క్రమంలో మొట్ట మొదటగా ఆర్టీసీ బస్సులో మహి ళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుర్గా రాణి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిజం చేస్తూ, మహిళలు రాష్ట్ర పరిధిలో ఎక్కడికైనా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందని అన్నారు. మహిళలందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని పెరుగుతున్న బస్సు చార్జీల వల్ల ఇబ్బందులు పడుతున్న నిరుపేద మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు ఈ సందర్భంగా చాలా సంతోషంగా ఉన్నారని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## ట్రాఫిక్ ఇబంధులను సృష్టించిన మాల్స్ పై జోనల్ కమీషనర్

### పిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్..

### ముంబై ప్రధాన రహదారి పక్కన ఉన్న మాల్స్ గతప్రభుత్వ హయాంలో కబ్జా చేసి ర్యాంప్ లను నిర్మించి పార్కింగ్ ఏర్పాటు...ఏకాంత్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని గత ప్రభుత్వ హయాంలో బిఆరఎ ఎస్ నాయకులం అని చెప్పుకొని చెన్నయ్ షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, వారు రోడ్డును కబ్జా చేసి ర్యాంప్ లను నిర్మించి పార్కింగ్ ఏర్పాటు చేసుకోవడం వల్ల నిజాంపేట్ వరకు ట్రాఫిక్ జాం అయి ప్రజలు నరకం చూస్తున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్ ఆరోపించారు, ఈవిషయాన్ని కూకట్పల్లి జోనల్ కమీషనర్ డిప్యూటీ కమీషనర్ కి పిర్యాదు చేయడంతో వారు సానుకూలంగా స్పందించి షాపింగ్ మల్స్ కి నోటీసులు జరిచేస్తామని హామీవడం జరిగింది. ఈకార్యక్రమంలో పల్నాటి అశోక్, రమేష్, నవీన్, నాగరాజు, పాల్గొన్నారు. ...

## డివిజి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం...చేసిన యువనేత రామకృష్ణ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీలో నివసించే లక్ష్మమ్మ (64) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. శ్రీధర్ పంతులు, శివ శంకర్, నాగేష్, రవి, రామస్వామి తదితరులు ఉన్నారు....

## తిరుమల శ్రీ వెంకన్న స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణా రావు కార్పొరేటర్లు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని కూకట్పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణా రావుతో కలిసి దర్శించుకున్న నియోజకవర్గ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాస్ రావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, పండాల సతీష్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్,పగుడాల బాబురావు,మాధవరం రంగారావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు....

## సమాజం శాంతి మార్గంలో నడవాలంటే గుడులు గోపురాలు నిర్మించాలి

### మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.....



టైమ్స్ ఆఫ్ వార్త ః బాన్సువాడ:

సమాజం శాంతి మార్గంలోన పయనించాలంటే గుడులు గోపురాలు నిర్మించాలని మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో తోపాటు శ్రీ భక్త మార్కండేయ మందిరంలో నిర్వహించిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి భక్తులనుదేశించి ప్రసంగించారు. సమాజానికి మంచి మార్గం అవసరమని దానిని దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అన్ని దేవతల మందిరాలు నిర్మించామని అన్నారు. పూర్వకాలంలో రాజులు చెరువులు, చెక్ డ్యాములు ,గుడులు, గోపురాలు నిర్మించారని అన్నారు. ఒకటి నీటి ద్వారా రైతులు సుభి క్షంగా ఉండి పంటలు పండితే, రెండోది ఆలయాల ద్వారా శాంతి సామ రస్యం నెల కొంటుందని అన్నారు. ఇప్పుడు ప్రజా దీవెనతో మేము కూడా అదే పని చేస్తున్నామని అన్నారు. భక్తి మార్గం వేరు రాజకీయ మార్గం వేరైనా రాజకీయ నాయకుడు పవిత్రంగా ఉంటే దేవుడు దీవిస్తాడని అన్నారు. అందరు బాగుండాలని లోక కళ్యాణం కోసం దేవతల కళ్యాణం నిర్వహిస్తారని అన్నారు.మంచితనం మానవత్వం మన వెంట వస్తుందని, వందల కోట్లు ఉన్నా మన వెంట రావని అన్నారు. ఇటీవల జరిగిన ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని వారందరికీ ధన్యవాదాలు తెలుపు తున్నానని అని అన్నారు...

## ప్రజాస్వామ్యం కోసం ప్రజలు పోరాడారు

### ప్రశ్నించే గొంతుకగా ఉంటా: కూనంనేని

**ఖమ్మం,డిసెంబర్12 :** ప్రజాస్వామ్యం,స్వేచ్ఛ,వాక్ స్వాతం త్ర్యం, భావస్వేచ్ఛ కోరుకు న్నారు కాబట్టే 10 ఏళ్ల రాచరిక పాలనకు చరమగీతం పాడారని సిపిఐ నేత, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. ప్రజలు వారి బాధలు చెప్పుకోవడానికి,ఆ బాధలను వినే నాయకులను ఇష్టప డతా రన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని నమ్మదగ్గ హామీలు ఇచ్చిందన్నారు. కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదని కూనంనేని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల లింకును తాము బయటపెట్టి, ఓడించాలను కున్నామ న్నారు. అందుకే చివరి నిమిషంలో కాంగ్రెస్‌తో ఒక్క సీటు ఇచ్చినా పొత్తు పెట్టుకున్నామని కూనంనేని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, టీడీపీ, న్యూడెమోక్రసీ, సీపీఎం, జనసమితి పార్టీలు మనస్ఫూర్తిగా పనిచేశాయన్నారు. ఈ గెలుపు ఒక్క సీపీఐది కాదని.. ప్రశ్నించే గొంతుక అసెంబ్లీలో ఉండాలని అనుకున్న ప్రతి ఒక్కరిదన్నారు. పేదవాడి గొంతుక వినిపించాలని అనుకున్న న్యాయం కోసం తనను ఆదరించారన్నారు. ఇంకా చాలా మంది కమ్యూనిస్టులు ప్రశ్నించేందుకు అసెంబ్లీలో ఉండాలని.. కానీ తనకు ఒక్కడికే అవకాశం వచ్చిందన్నారు.

## నల్లగొండ రంగారెడ్డి జిల్లాల మదర్ డైరీ చైర్మన్

# చక్రపాణి ప్రథమ వర్ధంతి..

### హాజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

### ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతంశెట్టి చక్రపాణి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి ఉప్పునూతుల పురుషోత్తం రెడ్డి అనుచరుడిగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా రాజకీయ నిర్వహించారు. అప్పట్లో ఉమ్మడి నల్గొండ రంగారెడ్డి జిల్లాల మదర్ డైరీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టి డైరీ ని అభివృద్ధి బాటలో తీసుకెళ్లారు. అంతేగాక చక్రపాణి స్వయాన రైతు కావడంతో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు నిర్వహించి అన్నదాతల నుండి ప్రశంసలు పొందారు. గత సంవత్సరం పోతం శెట్టి చక్రపాణి మృతి చెందారు. ఈ సందర్భంగా అతని కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ పోతశెట్టి వెంకటేశ్వర్లు, అతని కుటుంబ సభ్యులు ఘనంగా ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. అతని జీవితకాలంలో కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను వర్ధంతి సభకు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కొనియాడారు. అతని చిత్రపటానికి పూలమాలవేసి గత స్మృతులను జ్ఞాపకం చేసుకొని బాలులో అర్పించారు. పోతశెట్టి చక్రపాణి గొప్ప కాంగ్రెస్ పార్టీ నాయకుడని అభివర్ణించారు. ఈ వర్ధంతికి వివిధ ప్రాంతాల నుండి అనేకమంది ప్రజాప్రతి నిధులు అభిమానులు, నాయకులు కార్యకర్తలు హాజరై ఘనంగా నివాళులర్పించారు.

## కౌలురైతులను ఎలా గుర్తిస్తారో అని చూశా

### తెలంగాణ ప్రభుత్వంపై కెటిఆర్ సెటైర్లు



**హైదరాబాద్,డిసెంబర్12 :** మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ కొత్త సర్కార్‌పై సెటైర్లు వేశారు. కౌలురైతులనుఎలా గుర్తిస్తారో.. పైసలు ఎట్లా వేస్తారో చూద్దామనుకుంటే 6 నెలలు తప్పించు కు న్నారుగా?అంటూఎక్స్‌వేదికగా ఎద్దేవా చేశారు. 22 లక్షల మంది కౌలు రైతులకు పెట్టుబడి లేనట్టేనా యాసంగికి అని విమర్శలు గుప్పించారు. మళ్లీ ఒక బహిరంగ లేఖ రాస్తాడా ముఖ్యమంత్రి..? అని విమర్శించారు. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే పక్రియను తక్షణమే ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిం చారు.ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది కలగకుండా మంగళవారం నుంచిపెట్టుబడి సాయం పంపిణీ చేయాలనిసూచించారు.వ్యవసాయ శాఖపై సచివాలయంలో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగానే రైతుబంధు పంపిణీపై ఆదేశాలిచ్చారు.

## వేర్వేరు ప్రమాదాల్లో టాటా ఏస్ దగ్ధం

### పొలాల్లోకి దూసుకు పోయిన ఆర్టీసీ బస్

**వరంగల్,డిసెంబర్12 :** వేర్వేరు ప్రమాదాల్లో ఓ వాహనం తగులబడగా, ఓ ఆర్టీసి బస్సు పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు. హనుమకొండ జిల్లా కరుణా పురంలో జాతీయ రహదారిపై టాటాఎస్ వాహనంలో మంటలు చెలరేగాయి. ప్రయాణికులతో వెళ్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. క్షణాల వ్యవధిలో టాటాఎస్ వాహనం నడిరో డ్డుపైనే దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. మరో ఘటనలో వరంగల్ రోడ్డు ప్రమాదం జరిగింది. జిల్లా లోని దామెర మండలం ఊరుగొండ గ్రామం సమీపంలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గాయపడిన వారిని చికిత్స కోసం దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 70మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ బస్సు మంగళవారం ఉదయం హనుమకొండ నుంచి ఏటూరునాగారం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

## మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డినీ సన్మానించిన కార్యకర్తలు, నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బాన్సువాడ నియోజకవర్గం నుండి ఘనవిజయం సాధించిన పోచారం శ్రీనివాసరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.బాన్సువాడ పట్టణంలోని బారాస పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో, నివాసంలో పోచారం ని కలిసిన బాన్సువాడ పట్టణ, మండలాల, గ్రామాల, తాండాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోచారం ని శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం గారు చేసిన అభివృద్ధి, ప్రజలకు చేసిన సేవలు ఆయన ఘనవిజయానికి ప్రతీక అని కొనియాడారు.తనకు శుభాకాంక్షలు తెలియజేసిన అందరికి పోచారం గారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస ప్రజా ప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి సిపిఐ నాయకుల అభినందనలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయ దుందుభి మోగించిన మల్ రెడ్డి రంగారెడ్డిని సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సిపిఐ ప్రధాన కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి వారు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలు తెలివైన వారిని తమ నియోజకవర్గ అభివృద్ధి కోసం మల్ రెడ్డి రంగారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా నాయకులు సామిడి శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్,మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, కేతరాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పర్యవేక్షణ లోపం చౌకబియ్యం అక్రమ రావాణా

**నిజామాబాద్,డిసెంబర్12 :** అక్రమంగా తరలిస్తున్న వందల క్వింటాళ్ల బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకోగా, అనధికారంగా తరలింది లెక్కకు అందనంత ఉంటుందని అంటున్నారు. బియ్యం అక్రమ రవాణాను నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పౌరసరఫరాల అధికారులు చెబుతున్నా అక్రమ రవాణా ఆడగం లేదు. పేదలకు చెందాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నా అక్రమ రవాణా తగ్గడం లేదు. లబ్ధిదారులకు సక్రమంగా సరకుల పంపిణీని పర్యవేక్షణ చేయాల్సిన మండల తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టనట్లుగా వ్యవహరించడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలు పాతుకుపోయాయి. డీటీల సాయంతో నిత్యం తనిఖీలు చేస్తూ అక్రమ రవాణా జరుగుతున్న ప్రదేశాలపై నిఘా ఉం చామన్నా ఎక్కడా కానరావడం లేదు. నిరుపేదల కడుపుకొట్టి అక్రమార్కులు సొమ్ము చేసుకుం టున్నారనే దారుణం ఈ తనిఖీల్లో వెలుగులోకి వచ్చింది. చెక్‌పోస్టు దాటి బియ్యం మహారాష్ట్రకు తరలుతోంది. స్థానికంగా ఉన్న వ్యాపారులు బియ్యాన్ని సేకరించి పాలిష్, ప్యాకింగ్ చేసి మళ్లీ విక్రయిస్తున్నారు. రేషన్ సరకుల ఇంటర్‌నెట్‌లో కీ రిజిస్టర్ ఆధారంగా విడుదలవుతున్నాయని డీలర్లు అక్రమాలకు తెరతీస్తున్నారు. మీ సరకులు అన్‌లైన్‌లో రాలేదని లబ్ధిదారులను ముప్పతిప్పలు పెట్టి, రేషన్ కార్డులను తీసుకుని సరకులను కాజేస్తున్నారు. వస్తువుల ధరల పట్టికలు ఏ రేషన్ దుకాణంలో కానరావు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ప్రతి మాసం అన్ని దుకాణాలను తనిఖీ చేయాల్సి ఉండగా, ఈ తనిఖీలు మొక్కుబడిగా సాగుతున్నాయి.

## విద్యుత్ బకాయిలే సమస్య..

### గుదిబండగా అక్రమ కనెక్షన్లు

**వరంగల్,డిసెంబర్12 :** పేరురుపోతున్న విద్యుత్ బకాయల కారణంగా సంస్థకు నష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం వరంగల్ రూరల్, అర్బన్‌గా రెండు డివిజన్లుగా విభజించి సేవలు అందిస్తున్నారు. ఈ రెండు డివిజన్‌లలోనే సుమారు నాలుగు లక్షలకుపైగా విద్యుత్తు సర్వీసులు ఉన్నాయి. అత్యధిక ఆదాయం కూడా ఈ రెండు డివిజన్ల నుంచే వస్తుంది. విద్యుత్ ఉద్యోగుల సంఖ్య పెరిగినా ఆదాయ వనరులు పెద్దగా పెరిగిన దాఖలాలు లేకపోవడంతో కంపెనీ పీక ల్లోతు నష్టాలతో కాలం నెట్టుకొస్తుంది. పదోన్నతులు కల్పించకుండా ప్రస్తుతమున్న ఇంజినీ ర్లతోనే కొత్త జిల్లాల్లో సర్దుబాటు చేస్తున్నారు. పని లేని విభాగాలకు సంబంధించిన పోస్టులను రద్దు చేసి సర్దుబాటు చేశారు. పేరుకుపోయిన బకాయిలు వసూలయితేనే సంస్థ మనుగడ సాధ్యమని కొందరు అధికారులు అన్నారు. ఇదిలావుంటే గ్రేటర్ పరిధిలో సుమారు పదివేల వరకు అక్రమ నల్లా కనెక్షన్లు ఉన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు భావిస్తున్నారు.

TIMES OF VARTHA (13-12-23)fff_times of varha main (13-2).qxd 12/13/2023 6:06 AM Page 7



# ప్రభుత్వాన్ని అస్థిరపరచే కుట్ర

## డిజిపికి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్,డిసెంబర్12 :** బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఎమ్మెల్యేలపై తెలంగాణ డీజీపీ రవిగుప్తాకి కాంగ్రెస్ నేతలు మంగళవారం నాడు ఫిర్యాదు చేశారు. పీసీసీ జనరల్ సెక్రెటరీలు కైలాష్ నేత, చారుకొండ వెంకటేష్, మధుసూదన్‌రెడ్డి డీజీపీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదును డీజీపీకి ఇచ్చారు. ఇటీవల ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఎమ్మెల్యేలు కుట్ర పన్ని ఒకరకమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే డీజీపీకి ఫిర్యాదు చేశాం. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఎమ్మెల్యేలు రాష్ట్రంలో కుట్రలకు తెరలేపారు. మా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని కులగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. డీజీపీ రవిగుప్తాకు వినతిపత్రం ఇచ్చాం. సమగ్రంగా అధ్యయనం చేయాలని డీజీపీని కోరాం. ప్రజలందరూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఎమ్మెల్యేల వ్యాఖ్యలను గమనిస్తున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

# అవినీతిలో కాంగ్రెస్‌ది 70ఏళ్ల చరిత్ర

## మరోమారు ట్వీట చేస్తూ ప్రధాని విమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్12 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ పార్టీ అవినీతి పై చురకలు వేశారు. ఒడిశాలోని డిస్టిలరీలపై వరుస దాడుల్లో సుమారు రూ.350 కోట్ల నల్లధనం, 3 కిలోల బంగారు అభరణాలను ఆదాయం పన్ను శాఖ స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో మోదీ తాజా ట్వీట్ చేశారు.ఇండియాలో...డబ్బు దోపిడీ ఫిక్షన్ స్టోరీలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ ఉంది కదా,వాళ్లదోపిడీచరిత్ర70ఏళ్లు, ఆచరిత్ర లెజెండ్రీ. ఆ లెజెండ్రీ దోపిడీలను ఇంకా లెక్కపెడుతూనే ఉన్నారని అంటూ మోదీ ట్వీట్ చేశారు. పట్టుబడిన కరెన్సీ నోట్లు, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఉన్న ఒక వీడియోను బీజేపీ పోస్ట్ చేసింది. స్పానిష్ హిట్ సిరీస్ 'మనీ హీస్ట్'పై బీజేపీ క్రియేట్ చేసిన మార్ఫ్‌డ్ వీడియోను మోదీ షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

# నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటాం: దేవిరెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్12 :** ఓటమితో కుంగిపోవటం రాజకీయ నాయకుల లక్షణం కాదని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలకు ప్రజల వైపు ఉండాలనే సూత్రీకరణకు అనుగుణంగా తాము ఉంటామని, ఈ క్రమంలో గెలిచిన ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీగా తాము నిర్మాణాత్మక సూచనలు తప్పకుండా చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సూచించారు. గెలిచినా ఓడినా ప్రజల యోగక్షేమాలే పరమాధిగా పనిచేస్తామని ఆయన వెల్లడించారు. తొందరపడి ఎవరూ వ్యాఖ్యలు చేయడం సరియైంది కాదన్నారు. ఓటమిని హుందాగా స్వీకరిద్దామన్నారు. కొత్త ప్రభుత్వానికి కనీసం నాలుగైదు నెలల సమయం ఇచ్చి వేచి చూశాక.. హామీలు అమలు చేయకపోతే ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా వ్యవహరిస్తామని చెప్పారు. తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వ్యాఖ్యలను ఆయన తిప్పి కొట్టారు. ప్రజా సేవకు పార్టీ మారాల్సిన అవసరం లేదన్నారు.

# పార్టీ ఆదేశిస్తే మెదక్ ఎంపిగా పోటీ

**హైదరాబాద్,డిసెంబర్12 :** భారతీయ జనతా పార్టీ ఆదేశిస్తే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ నుంచి ఎంపిగా పోటీ చేస్తానని ఆ పార్టీ నేత రఘునందన్ తెలిపారు. ఇటీవల ఆయన దుబ్బాకలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దుబ్బాకలో డబ్బులు పంచడంతోనే బిఆర్ఎస్ విజయం సాధించిందని ఆరోపణలు చేశారు. సిపికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని దుయ్యబట్టారు. దుబ్బాక్ నుంచి పోటీ చేసి రఘునందన్ ఓటమి పాలయ్యారు. ఈ నియోజకవర్గంలో రఘునందన్‌పై కొత్త ప్రభాకర్ రెడ్డి గెలిచారు. 53 వేలకు పైగా ఓట్ల తేడాతో ప్రభాకర్ రెడ్డి గెలిచారు.

# టీఎస్‌పీఎస్సీ సభ్యుడు ఆర్ సత్యనారాయణ రాజీనామా

**హైదరాబాద్,డిసెంబర్12 :** టీఎస్‌పీఎస్సీ సభ్యుడు ఆర్ సత్యనారాయణ రాజీనామా చేశారు. తాను ఏ తప్పు చేయలేదు.. అయినా తప్పుకుంటున్నానని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమ బాధ్యత నిర్వర్తించే వాతావరణం లేదని పేర్కొన్నారు. కొత్త కమిషన్ ఆధ్వర్యంలోనే నియామకాలు జరగాలన్న ఉద్యోగార్థుల ఆకాంక్షలను గౌరవిస్తున్నాను. ఇప్పుడే కాదు.. తన విద్యార్థి జీవిత కాలం నుంచి కూడా తాను నిరుద్యోగుల పక్షమే. ఇక ముందు కూడా నిరుద్యోగుల పక్షమే. మీ అందరి ఆశలు, ఆకాంక్షలు వీలైనంత త్వరగా నెరవేరాలని కోరుకుంటున్నానని సత్యనారాయణ పేర్కొన్నారు.

# ఆర్థిక శాఖ పుస్తకం ఆవిష్కరించిన భట్టి

**హైదరాబాద్,డిసెంబర్12:** రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అలాగే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మతో పాటు ఆశాఖ ఉన్నతాధికారులు మంత్రిని కలసి అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా పని చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ రూపొందించిన 'తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్'అనే పుస్తకాన్ని మంత్రి బట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనతో భరోసా

## నిరుద్యోగలు సమస్యలు సిఎంకు వివరిస్తాం: వెంకట్

**హైదరాబాద్,డిసెంబర్12 :** నిరుద్యోగుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ తెలిపారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో ఉన్న నిరుద్యోగులు పేపర్ లీకవుతున్నాయని మొరపెట్టుకున్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పారు. ఆరోజు రేవంత్‌రెడ్డి చెపినట్టు .. టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేస్తానని మాట ఇచ్చారన్నారు. సోమవారం సీఎం 48 గంటల్లో పేపర్ లీకేజీలపై టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని వివరణ అడిగితే ఆయన తప్పిదాలను కప్పిపుచ్చు కోడానికి రాజీనామా చేశారని చెప్పారు. టీఎస్పీఎస్సీ ప్రక్షాలనపై సీఎం తీసుకున్న నిర్ణయం నిరుద్యోగులకు భరోసాని ఇస్తుందన్నారు. టీఎస్పీఎస్సీ విషయంలో సీఎం కలిపించిన భరోసాకి విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు. రాష్ట్రంలో వివిధ శాఖలల్లో ఉన్న భర్తీలను నిరుద్యోగులతె భర్తీ చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని భావిస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకి ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎన్ఎస్‌యూఐ పనిచేస్తుందని తెలిపారు. సీఎం సమక్షంలో టీఎస్పీఎస్సీ (÷ూఖాఅ) నిరుద్యోగులకు న్యాయం చేసే దిశగా పనిచేస్తుందని నమ్ముతున్నామని బల్మూరి వెంకట్ పేర్కొన్నారు.

# జెన్కో రాత పరీక్ష వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్12 :** జెన్కో రాత పరీక్షను తెలంగాణ ప్రభుత్వం వాయిదా వేసింది. ఈనెల17వ తేదీన జరగాల్సిన జెన్కో పరోక్షని వాయిదా వేశారు. ఇతర సంస్థల, ప్రభుత్వ పోటీ పరీక్షలు ఉండడంతో జెన్కో రాత పరీక్షను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని పలువురు నిరుద్యోగులు కోరారు. అభ్యర్థులు కోరడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ పరీక్షను వాయిదావేసింది.దీంతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు

## తరవాత అభివృద్ధి కోసం కృషి

## హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం





**హుస్నాబాద్,డిసెంబర్12 :** కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి హుస్నాబాద్‌లో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, అనంతరం అభివృద్ధి ఎజెండాగా పనిచేయాలని సూచించారు. మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ సమావేశ మందిరంలో మంత్రికి పౌరసన్మానం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజితతో పాటు పాలకవర్గం మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హుస్నాబాద్ పట్టణానికి చుట్టూ 40కిలోమీటర్ల వరకు పెద్ద పట్టణం లేదని, హుస్నాబాద్ పట్టణాన్ని నగరంగా తయారు చేసి ఈ ప్రాంత ప్రజలు గర్వంగా చెప్పుకునే విధంగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. హుస్నాబాద్‌కు మెడికల్ కాలేజీ మంజూరు ఖాయమని, ఇందుకోసం స్థల పరిశీలన చేయాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించామని తెలిపారు. అనంతరం హుస్నాబాద్ లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. అక్కడ వాసవీ సేవా సమితి వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దవాఖాన లోపలికి వెళ్లి రోగులతో మాట్లాడి సౌకర్యాలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# యశోదలో కెసిఆర్‌కు మంమంత్రుల పరామర్శ

## త్వరగా కోలుకుని రావాలని ఆకాంక్ష



**హైదరాబాద్,డిసెంబర్12 :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు (పరామర్శలు కొనసాగుతున్నాయి. తుంటి ఎముక ఫ్యాక్చర్‌తో ప్రస్తుతం కేసీఆర్ సోమాజిగూడ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు కేసీఆర్‌ను కలిసి పరామర్శిస్తున్నారు. చంద్రశేఖర్‌రావుని మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ... కేసీఆర్‌ని పరామర్శించేందుకు వచ్చాం. కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు... బహుశా రెండురోజుల్లో కేసీఆర్ డిశ్చార్జ్ అవుతారని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కేసీఆర్‌ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నాం. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలని కోరాం. స్పీకర్ ఎన్నికలో కూడా ఏకగ్రీవంగా ఎన్నిక జరిగే విధంగా సహకరించాలని కేసీఆర్‌ని కోరాం. కేసీఆర్‌కి ఉన్న సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని అందించాలని కోరాం. అందరూ నాయకులను కలుపుకుని ప్రజలకు మంచి పాలన అందిస్తామని కేసీఆర్‌కి చెప్పామని దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తాజాగా మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫోన్ చేసి కేసీఆర్ ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే సమయంలో యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ మరోసారి కేటీఆర్‌కు ఫోన్ చేసి కేసీఆర్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ బుధవారం స్వయంగా వచ్చి కేసీఆర్‌ను పరామర్శించనున్నారు. ఇప్పటికే కేటీఆర్‌కు గవర్నర్ ఫోన్ చేసి కేసీఆర్ ఆరోగ్యస్థితి పై ఆరా తీసి పరామర్శించిన సంగతి తెలిసిందే.

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌కు స్థానచలనం

(మొదటిపేజీ తరువాయి)

జరిగాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో కమిషనర్లను బదిలీ చేస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నూతన సీపీగా కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాచకొండ సీపీగా సుధీర్ బాబు , సైబరాబాద్ సీపీగా అవినాష్ మహంతి నియమితులయ్యారు. అలాగే హైదరాబాద్ పాత సీపీ సందీప్ శాండిల్యాను తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ సీపీ చౌహాన్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇదిలావుంటే మాజీ డీజీపీ అంజనీ కుమార్‌పై కేంద్ర ఎన్నికల సంఘం సస్పెన్షన్ ఎత్తివేసింది. డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగియక ముందే పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని అప్పటి డీజీపీ అంజనీ కుమార్‌తోపాటు అదనపు డీజీ సంజయ్ కుమార్, మహేశ్ భగవత్ కలిశారు. దీంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేయగా, మిగిలిన ఇద్దరు ఐపీఎస్ అధికారులకు నోటీసులు జారీచేసింది. అయితే తాను ఉద్దేశపూర్వకంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించలేదని ఈసీకి మాజీ డీజీపీ తెలిపారు. ఎన్నికల ఫలితాల రోజున రేవంత్ రెడ్డి పిలిస్తే వెళ్లానని చెప్పారు. ఇలాంటి ఘటన పునరావృతం కాదని వివరణ ఇచ్చారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ఈసీ.. సస్పెన్షన్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సీఈసీ సమాచారం అందించింది. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగింది.. డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడయ్యాయి. ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో కొనసాగింది. పూర్తిస్థాయిలో కౌంటింగ్ పూర్తికాకముందే డీజీపీగా ఉన్న అంజనీకుమార్ మధ్యాహ్నం సమయంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఐపీఎస్ అధికారులు మహేశ్ భగవత్, సంజయ్ కుమార్‌తో కలిసి రేవంత్ వద్దకు వెళ్లిన ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతోపాటు ఓట్ల లెక్కింపు పూర్తవకముందే డీజీపీ హోదాలో రేవంత్ రెడ్డిని కలవడంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆనపై సస్పెన్షన్ వేటువేసిన విషయం తెలిసిందే.

# ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

పనులు ప్రారంభిస్తామన్నారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఛైర్మన్‌ను కలిసి చర్చిస్తానన్న ఆయన, గత ప్రభుత్వం రూ. 300 కోట్ల విషయంలో ప్రాజెక్టు ముందుకు వెళ్లకుండా చేసిందన్నారు. రూ. 20 వేల కోట్ల విలువైన ప్రాజెక్టు పూర్తిగా కేంద్రం భరిస్తోందన్న కోమటిరెడ్డి, యుటిలిటీ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కోరిందన్నారు. గత ముఖ్యమంత్రి రూ. 300 కోట్లు ఇవ్వలేమని లేఖ రాయడంతోనే పనులు ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. 340 కి.మీ పొడవైన రీజనల్ రింగ్ రోడ్ తెలంగాణకే మణిహారం అని, సగం తెలంగాణ రాష్ట్రం దీని కింద కవర్ అవుతుందన్నారు. దేశంలో మరెక్కడా ఇంత పెద్ద రింగ్ రోడ్డు ప్రాజెక్టు లేదన్నారు.ముఖ్యమంత్రితో చర్చించి యుటిలిటీ ఖర్చులు భరిస్తామంటూ కేంద్రానికి లేఖ రాయిస్తానన్నారు. నెల రోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చూస్తామని, రూ. 60 కోట్లకు ఒక టెండర్ చొప్పున బిట్లుగా పనిని విభజించి త్వరగా పూర్తయ్యేలా చూస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. నల్గొండ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఆయన ఎన్ఎస్‌యూఐ ద్వారా రాజకీయాల్లోకి ఆరంగేట్రం చేశారు. 1999, 2004, 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. నల్గొండ స్థానం నుంచి వరసగా 3 సార్లు విజయం సాధించిన తొలి సభ్యుడిగా పేరు సంపాదించుకున్నారు. వైఎస్, రోశయ్య మంత్రివర్గాలలో ఐటీ, యువజన సర్వీసులు, క్రీడల మంత్రిగా పని చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో మౌలిక వసతులు, పెట్టుబడులు శాఖల మంత్రిగా పని చేసిన ఆయన, తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 2011 అక్టోబరు 5న మంత్రి పదవికి రాజీనామా చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 4500 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2022 ఏప్రిల్ 10న శాసనసభ ఎన్నికల స్టార్ క్యాంపెనర్‌గా నియామకం అయ్యారు. 2023 సెప్టెంబర్ 20న కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో స్థానం సంపాదించారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నుంచి పోటీ చేసి విజయం సాధించి...మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

# ఆందోళనకరంగా పౌరసరఫరాల శాఖ

(మొదటిపేజీ తరువాయి)



లేదని చెప్పారు. కొందరు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. గ్యాస్ సిలిండర్ హామీ వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డు దరఖాస్తులపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలో రైతుల నుంచి సివిల్ సప్లై శాఖ ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యం వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేద ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న బియ్యం సరఫరా విషయంలో మరింత పారదర్శకంగా ఉండాలన్నారు. 1.8 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రజలకు ఉచితంగా ఇస్తున్నామని, కానీ ప్రజలు వాటిని ఉపయోగించుకుంటున్నారా అన్నది మనం గమనించాలని ఆధికారుకులకు సూచించినట్లు తెలిపారు. కిలో 39 రూపాయలు పెట్టి బియ్యం సేకరించి ప్రజలకు ఉచితంగా ఇస్తున్నామని.. కానీ, అవి పేదలు తినకపోతే ఇంత పెద్ద గొప్ప ఉచిత బియ్యం పథకం నిరుపయోగం అవుతుందని అన్నారు. మొక్కుబడిగా కాకుండా లోపాలు ఎక్కడ ఉన్నాయో వెతకాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బియ్యం పేదలకు ఎలా ఉపయోగకరమైన పథకంగా ఉంటుందో అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. రేషన్ బియ్యాన్ని కొందరు పక్కదారి పట్టిస్తున్నారని.. పేదలకు ఇస్తున్న బియ్యం వారు తినే విదంగా ఉండాలి తప్ప.. దుర్వినియోగం కావొద్దని అన్నారు. మిల్లర్ల సమస్యలపైనా అధికారులతో చర్చించామని తెలిపారు. కొత్త రేషన్ కార్డు దరఖాస్తులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. పేదలకు నాణ్యమైన రేషన్ బియ్యం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజలకు అవినీతిలేని పారదర్శకమైన పాలన అందిస్తామన్నారు. సచివాలయంలో యాసంగి, వర్షాకాలంలో ధాన్యం ఉత్పత్తిపై అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లింగ్ సామర్థ్యం, బియ్యం నాణ్యత అధికారులు మంత్రికి వివరించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ పారదర్శకంగా జరగాలని అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. రూ.56 వేల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పారు.

# బిజెపి నేతలకు చరిత్ర తెలియదు

## నెహ్రూపై అమిత్ షా వ్యాఖ్యలపై రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్12 :** తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మంగళవారం స్పందించారు. బీజేపీ నేతలకు చరిత్ర తెలియదంటూ విమర్శలు గుప్పించారు. రాజ్యసభలో సోమవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా కాశ్మీర్ సమస్యకు నెహ్రూనే కారణం అంటూ విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ స్పందిస్తూ నెహ్రూ దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఏళ్ల తరబడి జైలులోనే ఉన్నారని, అమిత్ షాకు చరిత్ర తెలియదన్నారు. ఆయన చరిత్రను గుర్తుంచుకుంటాడని నేను ఆశించడం లేదన్నారు. ఇది కేవలం దృష్టి మళ్లించడమేనన్నారు. కుల గణనపైనే ఉందని.. దేశం సొత్తు ఎవరి చేతుల్లో ఉందనేది మొత్తం సమస్య అన్న రాహుల్.. ఈ విషయాలపై మాట్లాడేందుకు వారు (బీజేపీ) మాట్లాడడం లేదన్నారు. భయపడి పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నారని.. ఆయా అంశాలను కాంగ్రెస్ నిరంతరం ముందుకు తీసుకెళ్తూనే ఉంటుందన్నారు. పేదలకు వారి హక్కులను కల్పిస్తామన్నారు.

# కెసిఆర్ లేని నాయకత్వాన్ని ఊహించలేం

## లోటుపాట్లను ఆలోచించి ముందుకు సాగుతాం: జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట,డిసెంబర్12 :** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన కేసీఆర్ నాయకత్వం లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేక పోతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జోగులాంబ నుంచి ఆలంపూర్ వరకు అందరూ బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి పాలనప్పటికీ సూర్యాపేట మాత్రం బొడ్రాయిలా నిలిచి గెలిచిందని, వచ్చే ఎన్నికల వరకు ఒక్కటి లేకుండా అన్ని గెలుస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జరిగిన లోటుపాట్లను ఆలోచన చేసుకావాలని అవి మరలా పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు మనకు ప్రతిపక్ష బాధ్యతను ఇచ్చారని ప్రజల ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకొని ముందుకు పోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై వారంలో స్పష్టత వస్తుందని దానిపై ఆలోచన చేద్దామన్నారు. ప్రజలు విజ్ఞులని వారు ఆలోచన చేస్తారని, మన ప్రధాన బాధ్యత పార్టీ ఏ పిలుపునిచ్చినా వెంటనే స్పందించాలన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల తరఫున పోరాడటమే మన ప్రధాన కర్తవ్యమని, దీన్ని నాయకులు, కార్యకర్తలు దృష్టిలో ఉంచుకొని చైతన్య వంతులై పని చేయాలని పిలుపునిచ్చారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
13-12-2023



## సూర్యతో పనిచేయడం ఓ థ్రిల్: బాబీ డియోల్




28 ఏళ్ల తర్వాత 'యానిమల్'తో సూపర్ హిట్ అందుకున్నారు బాబీ డియోల్ . ప్రస్తుతం ఆయన వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. అటు తమిళం, ఇటు తెలుగు చిత్రాలతో ముందుకెళున్నారు. తెలుగులో 'హరిహర వీరమల్లు'తోపాటు బాలకృష్ణ చేయబోయే ఓ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమిళంలో సూర్య నటిస్తున్న 'కంగువా'లో విలన్ గా కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాలోని తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు బాబీ దేవోల్. 'కంగువా' కథ, అందులో నా పాత్ర బాగా నచ్చింది. ఇక చిత్ర బృందం అయితే ఎప్పటికీ గుర్తుండిపోతుంది. సూర్య నటన అద్భుతంగా ఉంటుంది. అలాంటి అంకితభావం ఉన్న నటుడితో పని చేయడం ఆనందంగా ఉంది. తమిళంలో నా తొలి చిత్రమిది. ఇప్పటి దాకా ఈ తరహా పాత్ర చేయలేదు. ఇందులోనేను చేస్తున్న పాత్ర నా కంఫర్ట్ జోన్లో లేదు. ఎందుకంటే నాకు ఈ భాష తెలియదు. రెండు నెలల్లో తమిళం నేర్చుకోలేను' అని అన్నారు. కంగ అనే ఓ పరాక్రముడి కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నారు. శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. 38 భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఐమ్యాక్స్, 3డీ వెర్షన్‌లోనూ ఇది అందుబాటులో ఉండనుంది. దిశా పటానీ కథానాయికగా నటిస్తుండగా..వచ్చే ఏడాది వేసవి కానుకగా ఈ చిత్రాన్ని

# లవ్‌ట్రాక్‌లో పడ్డ అడవిశేష్

## శృతిహాసన్‌తో కొత్త సినిమా





టాలీవుడ్‌లో ఉన్న యంగ్ డైనమిక్ హీరోల్లో ఒకరు అడివిశేష్. క్షణం, గూడఛారి, మేజర్, హిట్ 2 సినిమాలతో హీరోగా తనకంటూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. ఈ క్రేజీ హీరో కాంపౌండ్ నుంచి ఇప్పటికే గూఢచారి 2 వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అడివిశేష్ కొత్త సినిమాకు సంబంధించిన ప్రకటన ఒకటి బయటకు వచ్చింది. ఈ సారి లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ప్రేమ.. దాని వెనకున్న యూనిక్ స్టోరీని మీ ముందుకు తీసుకొచ్చేందుకు అడివిశేష్, శృతిహాసన్ కలిసి వస్తున్నారు.. నయా సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా.. ఆసియన్ సునీల్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. మొత్తానికి చాలా కాలం తర్వాత అడివిశేష్ నుంచి లవ్ ట్రాక్ రాబోతుండటంతో అంతా ఆసక్తి నెలకొంది. ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైనట్లు తెలియజేస్తూ అడివి శేష్.. 'జీ2' నుంచి ప్రీ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ సీక్వెల్‌ను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌లపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శేష్ ఎక్స్ శృతి అంటూ తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌ని మేకర్స్ వదిలారు. శృతిహాసన్ ఆ మధ్య లవ్ అంటూ.. సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చింది. ఆమె ప్రేమాయణంలో కాస్త గందరగోళం నెలకొనడంతో తిరిగి సినిమాలలోకి రీ ఎంట్రీ ఇచ్చింది. రీ ఎంట్రీలో ఆమెకు మంచి హిట్స్ కూడా పడ్డాయి. 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' సినిమాలతో హిట్స్ అందుకున్న శృతిహాసన్ రీసెంట్‌గా వచ్చిన 'హాయ్ నాన్న' సినిమాలోనూ మెరిసింది. ఇప్పుడు ప్రభాస్ సరసన 'సలార్'తో సంచలనానికి సిద్ధమవుతోంది. రీ ఎంట్రీలో స్టార్ హీరోలకే ఇంపార్టెన్స్ ఇచ్చిన శృతి.. ఇప్పుడు యంగ్ హీరో శేష్‌తో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమైంది. ప్రస్తుతానికి మేకర్స్ ఈ వివరాలను మాత్రమే రివీల్ చేశారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే అడివి శేష్ ఇప్పటి వరకు సస్పెన్స్ థ్రిల్లర్స్‌తో అలరిస్తూ వస్తున్నాడు. కానీ ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ చూస్తుంటే.. ఇదొక లవ్ స్టోరీ అని తెలుస్తుంది. ఈ లవ్ స్టోరీతో శేష్ ఎలా మెప్పిస్తాడో చూడాల్సి ఉంది. ఈ సినిమా విషయమై శేష్.. శృతిహాసన్‌తో ఉన్న ఫొటోలను షేర్ చేసి తన ఆనందాన్ని తెలియజేశాడు. ప్రస్తుతం ఆ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## 15న విడుదలకు సిద్ధంగా అఘోరి



బుల్లితెర నటుడు సిద్ధు సిధ్ కథానాయకుడిగా మారి..హీరోగా నటించిన 'అఘోరి' చిత్రం ఈనెల 15న విడుదలకు సిద్ధమైంది. ఇందులో షాయాజీ షిండే వైవిధ్యభరితమైన పాత్రను పోషించారు. పీవీఆర్ పిక్చర్స్ విడుదల చేసే ఈ చిత్రాన్ని మోషన్ ఫిల్మ్ పిక్చర్స్ ఐఎన్‌సీ పతాకంపై నిర్మాత సురేష్ కే మేనన్ నిర్మించారు. డీఎస్ రాజ్‌కుమార్ దర్శకత్వం వహించారు. శృతి రామకృష్ణన్ హీరోయిన్‌గా నటించగా, ఇతర పాత్రలను మైమ్ గోపి, డార్లింగ్ మదన గోపాల్, రియామికా, మాధవి, వెట్రి, కార్తీ, శరత్, డిజైనర్ భవన్ తదితరులు పోషించారు. వసంత్ ఛాయాగ్రహణం అందించగా, ఫోర్ మ్యూజిక్ బ్యాండ్ పేరుతో నలుగురు సంగీత దర్శకులు సంగీత స్వరాలను సమకూర్చారు. ఈ చిత్ర కథను దర్శకుడు డీఎస్ రాజ్‌కుమార్ వివరిస్తూ... ఇది పూర్తిగా వినోదాత్మక చిత్రం. ఆరు నుంచి అరవైయేళ్ళ వారు చూసేలా అన్ని రకాల కమర్షియల్ ఫీచర్లతో రూపొందించాం. అఘోరిగా షిండే అద్భుతంగా నటించారు. కేరళలోని అటవీ ప్రాంతాల్లో వేసిన భారీ సెట్లలో అఘోరీలతో ఉండే సన్నివేశాలను భీతిగొల్పేలా తెరకెక్కించాం. సినిమాలో గ్రాఫిక్స్ ప్రతి ఒక్కరినీ అబ్బురపరిచేలా ఉంటాయి. తెలుగులో 'సహా' చిత్రంలో నటించిన జక్కుల్లా బాబు ప్రతి నాయకుడి పాత్రను పోషించారు. కర్ణాటక ప్రభుత్వం నుంచి ఉత్తమ అవార్డు స్వీకరించిన శృతి రామకృష్ణన్ హీరోయిన్‌గా నటించారని వివరించారు.

## 22న రిలీజ్‌కు సలార్ సిద్ధం




### పాటల విడుదల పై అభిమానుల్లో ఆత్రుత

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం సలార్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీకి కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలకు రెడీ అవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ఏదో ఒక అప్‌డేట్‌తో మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నరు. సలార్ ఫస్ట్ సింగిల్‌కు అంతా సిద్ధమైంది. హోంబలే మ్యూజిక్‌లో పాటలను మీ ముందుకు తీసుకురాబోతున్నామని ట్వీట్ చేశారు మేకర్స్. మరికొద్ది సేపట్లో ఫస్ట్ సింగిల్ ప్రకటన ఉండబోతుందన్న అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు మూవీ లవర్స్. ఇటీవలే లాంఛ్ చేసిన సలార్ ట్రైలర్ నెట్టింట వ్యూస్ పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా మారుతోంది. ఇటీవలే సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకోగా.. సలార్‌కు సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తున్న సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## 21న విడుదల కానున్న డంకీ

### వైష్ణోదేవి ఆలయంలో షారూఖ్ పూజలు




ఒకే ఏడాది రెండు వెయ్యి కోట్ల సినిమాలు చేసిన హీరోగా షారుఖ్ ఖాన్ సంచలనం సృష్టించాడు. ఈ ఏడాది ప్రథమార్ధంలో 'పఠాన్'తో కలెక్షన్ కోత సృష్టిస్తే. ద్వితియార్థంలో 'జవాన్'తో కలెక్షన్‌ల మోత మోగించారు. ఇప్పుడు ఏడాది చివర్లో మరో సంచలనానికి సిద్ధమవుతున్నాడు ఈ బాలీవుడ్ బాద్‌షా. ప్రస్తుతం షారుఖ్ నటించిన 'డంకీ' చిత్రం విడుదలకు సిద్ధమైన విషయం తెలిసిందే. డిసెంబర్ 21వ తేదీన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర రిలీజ్‌కు ముందు షారుఖ్ ప్రముఖ పుణ్యక్షేత్రం జమ్మూకశ్మీర్‌లోని మాతా వైష్ణో దేవి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, ఏడాదిలో వైష్ణోదేవి ఆలయాన్ని షారుఖ్ సందర్శించడం ఇది మూడోసారి. జవాన్ చిత్రానికి ముందు గతేడాది డిసెంబర్‌లో షారుక్.. వైష్ణోమాతా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత 'పఠాన్' రిలీజ్‌కు ముందు కూడా ఆయన ఆ ఆలయాన్ని సందర్శించారు. ఆగస్టులో అక్కడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ రెండు చిత్రాలు సూపర్ డూపర్ హిట్ కావడంతో.. మూడోసారి 'డంకీ' రిలీజ్‌కు ముందు కూడా షారుఖ్ వైష్ణోదేవి ఆలయాన్ని సందర్శించారు. దీంతో ఈ చిత్రం కూడా హిట్ అవుతుందంటూ ఫ్యాన్స్ చెప్పుకుంటున్నారు.

## ప్రపంచ కప్ 2024

## షెడ్యూల్ ప్రకటించిన ఐసీసీ

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ కప్ 2024 షెడ్యూల్‌ను ప్రకటించింది. జనవరి 19 నుండి ఫిబ్రవరి 11 వరకు ఈ మ్యాచ్ లు జరగనున్నాయి. ఇంతకుముందు.. ఈ టోర్నమెంట్ శ్రీలంకలో నిర్వహించేందుకు నిర్ణయించగా.. ఇప్పుడు అక్కడి నుంచి వేదికను తరలించారు. ఈ టోర్నమెంట్ లో.. భారత్, బంగ్లాదేశ్, అమెరికా, వెస్టిండీస్, నమీబియా, ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్తాన్, నమీబియా, నేపాల్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్, జింబాబ్వే, ఐర్లాండ్, ఆస్ట్రేలియాతో కలిపి 16 జట్లు పాల్గొననున్నాయి. మొత్తం 41 మ్యాచ్‌లు జరుగనున్నాయి. బ్లూమ్‌ఫోంటెయిన్‌లోని మాంగాంగ్ ఓవల్‌లో జరిగే ఛాంపియన్‌షిప్ ప్రారంభ మ్యాచ్‌లో ఐర్లాండ్–యుఎస్‌ఎ జట్టు తలపడనున్నాయి. పోచెఫ్‌స్ట్రూమ్‌లోని జెబి మార్క్స్ ఓవల్, ఈస్ట్ లండన్‌లోని బఫెలో పార్క్, కింబర్లీలోని కింబర్లీ ఓవల్, బెనోనిలోని విల్లోమూర్ పార్క్ ఈ టోర్నమెంట్ కు వేదికలు కానున్నాయి. ఇదిలా ఉంటే.. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ తన తొలి మ్యాచ్ జనవరి 20న బంగ్లాదేశ్ తో ఆడనుంది. ఆ తర్వాత.. జనవరి 25, 28 తేదీల్లో జరిగే తొలి రౌండ్‌లో ఐర్లాండ్‌తోనూ, అమెరికాతోనూ భారత్ తలపడనుంది.

## బర్త్ డే పార్టీలో సందడి చేసిన ధోని



ఇండియా మాజీ క్రికెటర్ ఎం ఎస్ ధోని పేరు ఈ మధ్య సోషల్ మీడియాలో తెగ వినిపిస్తుంది.. అభిమానులను కలవడం, స్నేహితులకు సంబందించిన ఈవెంట్స్ లలో పాల్గొంటు సందడి చేస్తున్నాడు.. తాజాగా తన ఫ్రెండ్ పుట్టినరోజు వేడుకలో ధోని సందడి చేశాడు.. అందుకు సంబందించిన వీడియో, ఫోటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతున్నాయి.. ఆ వైరల్ అవుతున్న వీడియోలో అతను ఆ వ్యక్తి పుట్టినరోజును ఉత్సాహంగా జరుపుకోవడమే కాకుండా అతని ముఖానికి కేక్ పెట్టడం కూడా చూపిస్తుంది.. ఈ వీడియోను సుమీత్ కుమార్ బజాజ్ అనే యూజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ వీడియోలో గది మొత్తం బెలూన్‌లతో అలంకరించబడి, టేబుల్‌పై ఉంచిన రెండు కేకులను చూపిస్తూ మొదలవుతుంది. ఓ వ్యక్తి కేక్ కట్ చేయడానికి ముందుకు సాగిన క్షణంతో పాటు పుట్టినరోజు పాటను ఆనందంగా పాడే వ్యక్తుల సమూహంతో స్థలం ఉల్లాసంగా ఉంటుంది. %మీ% ధోనీ కేక్ ను తినిపించిన తర్వాత, ముఖానికి కేక్ పూయడం చేస్తాడు ధోని.. దానికి అందరు నవ్వుతారు.. ఫన్నీగా ఉంటుందిఈ వీడియో రెండు రోజుల క్రితం షేర్ చేయబడింది. పోస్ట్ చేసినప్పటి నుండి, ఇది ఎనిమిది లక్షలకు పైగా వీక్షణలను మరియు 72,000 కంటే ఎక్కువ లైక్‌లను పొందింది.. ఈ వీడియోను చూసిన ధోని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.. అలాగే నెటిజన్లు గ్రేట్ అంటూ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు.. మొత్తానికి ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది..

## ఫ్రాంచైజీల కళ్లన్నీ ఆ ఇద్దరిపైనే..

## కోట్ల వర్షం పక్కా!




4ఐపీఎల్ 2024 కోసం ఆటగాళ్ల వేలానికి సర్వం సిద్ధమైంది. డిసెంబర్ 19న దుబాయ్‌లో జరిగే వేలంలో మొత్తం 333 మంది ఆటగాళ్లు అమ్మకానికి ఉన్నారు. ఐపీఎల్ 2024 వేలం కోసం మొత్తం 1166 మంది ఆటగాళ్లు నమోదు చేసుకుకోగా.. ఫ్రాంచైజీలతో సంప్రదించాక ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ 333 మందితో తుది జాబితాను ప్రకటించింది. ఇందులో 214 మంది భారతీయులు ఉండగా.. 119 మంది విదేశీయులు, ఇద్దరు అసోసియేట్ దేశాల నుంచి ఉన్నారు. 333 మంది ఆటగాళ్లలో కొందరిపై కాసుల వర్షం కురవనుంది. వన్డే వరల్డ్‌కప్ 2023లో ఆస్ట్రేలియాను విజేతగా నిలపడంలో కీలకపాత్ర పోషించిన ఓపెనర్ ట్రావిస్ హెడ్‌పై ఫ్రాంచైజీలన్నీ కన్నేశాయి. అతడికి ఐపీఎల్ 2024 వేలంలో భారీ మొత్తం దక్కే అవకాశాలు ఉన్నాయి. దాదాపుగా 10 కోట్లకు పైనే హెడ్ అమ్ముడుపోయే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మరోవైపు వన్డే ప్రపంచకప్ 2023లో న్యూజిలాండ్ తరపున మెరిసిన రచిన్ రవీంద్రను కొనడానికి కూడా ఫ్రాంచైజీలు ఎగబడే అవకాశాలు ఉన్నాయి. ఆల్‌రౌండర్ కావడం రవీంద్రకు కలిసొచ్చే అంశం. అంతేకాదు ఓపెనింగ్ చేయడం, హిట్టింగ్ చేయడం కూడా అతడికి కలిసొచ్చే అంశాలు. ఆస్ట్రేలియా ఆటగాళ్లు ప్యాట్ కమిన్స్, జోష్ ఇంగ్లిస్, మిచెల్ స్టార్క్‌లకు మంచి డిమాండ్ ఉండనుంది. వీళ్ల కనీస ధర రూ. 2 కోట్లు. రచిన్ రవీంద్ర కనీస ధర రూ.50 లక్షలు. ఐపీఎల్ 2024 వేలంలో ఖర్చు పెట్టడానికి ఫ్రాంచైజీల వద్ద మొత్తం రూ. 262.95 కోట్లు ఉన్నాయి. ఈ వేలంలో మొత్తం 77 మందిని ఫ్రాంచైజీలు కొనుగోలు చేయనున్నారు. ఇందులో గరిష్టంగా 30 మంది విదేశీ క్రికెటర్లను జట్లు కొనుక్కోవచ్చు. భారత ప్లేయర్స్ హర్షల్ పటేల్, శార్దూల్ ఠాకూర్, ఉమేశ్ యాదవ్ కనీస ధర రూ. 2 కోట్లు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY,